# అన్నమయ్య సుభాషితాలు

(సంస్కృతానువాదంతో)

- ఆచార్య రవ్వా శ్రీహరి



తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

# అన్నమయ్య సుభాషితాలు

(సంస్కృతానువాదంతో)

సంపాదకుడు-అనువాదకుడు

ఆచార్య రవ్వా శ్రీహరి
ఎడిటర్-ఇన్-చీఫ్
తి.తి.దేవస్థానములు



తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

# ANNAMAYYA SUBHASHITALU

**(Acollection of Suktis in Tallapaka pada vanmayam along with Sanskrit Transalation)**

***Editor and Translator***
**Prof. R. SRI HARI**
**Editor-in-Chief**
**TT. Devasthanams**

T.T.D. Religious Publications Series No. 1133
© All Rights Reserved

*First Edition:- 2014*

*Copies:* 2000

*Published by :*
**M.G.GOPAL**, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

***D.T.P:***
Office of the Editor-in-Chief,
T.T.D, Tirupati.

*Printed at :*
***Tirumala Tirupati Devasthanams Press,***
Tirupati.

# ఉపనయనం

సుభాషితం అంటే సూక్తి. మంచిమాట అని అర్థం. మంచి మాటకు ఎంత విలువా, శక్తీ ఉంటాయో చెప్పలేం. సుభాషితాలు ప్రధానంగా మానవజాతికి నీతిని బోధిస్తాయి. ఉన్మార్గగాములైనవారికి సన్మార్గాన్ని ఉపదేశించి వారి జీవితాలకొక దీప్తిని కలిగిస్తాయి. చెడుమార్గంలో నడిచే ఒక వ్యక్తి ఎదుట ఆతని దుష్ప్రవర్తనను గురించి ఒక సుభాషితాన్ని వినిపిస్తే ఆతడు తన ప్రవర్తనకెంతో సిగ్గుపడతాడు. పశ్చాత్తాపపడతాడు. సన్మార్గంలో ప్రవర్తించడానికి కొంతైనా ప్రయత్నిస్తాడు. సుభాషితాలకు అంత శక్తి ఉందన్నమాట. ఎంతో లోకానుభవాన్ని పండించుకొని విజ్ఞులు చెప్పినవి సుభాషితాలు. తన జీవితమంతా అనుభవించిన ఒక సత్యాన్ని అనుభవజ్ఞుడు ఒక చిన్న సుభాషితంగా ప్రకటింపజేస్తాడు. అంటే ఒక చిన్న సుభాషితం ఒక వ్యక్తి జీవితానుభవమంతా నిండి ఉన్నదన్నమాట. ఆ దృష్టితో చూచినప్పుడు సుభాషితాలకెంత ప్రాధాన్యముందో విదితమౌతుంది.

సంస్కృతంలో సుభాషిత సాహిత్యం మనకు మూడు విధాలుగా కనిపిస్తుంది. ఒకటి – కేవలం సుభాషితాలనే స్వతంత్రంగా – అంటే మరో గ్రంథంలో అంతర్భూతం కాకుండా – రచించిన సాహిత్యం. దీనికి భర్తృహరి సుభాషితత్రిశతి వంటివి ఉదాహరణలు. సజ్జన పద్ధతి, దుర్జన పద్ధతి ఇత్యాది విషయాలపై ప్రత్యేకంగా రచించిన సాహిత్యమన్నమాట. రెండు – భిన్నభిన్న కవులచే ఆయా సందర్భాల్లో కావ్యగతంగానో లేక స్వతంత్రంగానో చెప్పిన సుభాషితాలను ఏర్చికూర్చిన సంకలన సాహిత్యం. దీనికి సుభాషిత భాండాగారం మొదలైనవి ఉదాహరణలు. ఇక మూడవది – వివిధ కవులు ఆయాకావ్యాల్లో సందర్భానుగుణంగా అర్థాంతరన్యాస రూపంగానో, దృష్టాంతపూర్వకంగానో ఏకదేశరూపంగా చెప్పిన సుభాషితాలు. రామాయణ, మహాభారతాదుల్లోనూ, కావ్యనాటకాది వాఙ్మయంలోనూ ఈ రకమైన

సుభాషితసాహిత్యం అపరిమితంగా కాన వస్తుంది. విశ్వశ్రేయఃప్రధానాలైన కావ్యనాటకాదుల్లో కవులు సందర్భానుగుణంగా కథతోపాటు సమాజానికి నీతిని బోధించడానికి ఎన్నెన్నో సూక్తులను పొదివి మనకందించినారు. ఈ సూక్తులు మానవజీవితంలోని వివిధ కోణాలకు సంబంధించిన అతని జీవనస్థాయిని మెరుగుపరచుకొని సార్థకం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. వీటిలో కవి ఆత్మీయతా, జీవితాను భవమూ ప్రతిఫలిస్తూ ఉంటాయి. యుక్తాయుక్త విచక్షణజ్ఞానం ఎందరికో ఉండవచ్చు కాని జీవితంలోని తమ అనుభవాలను, సత్యాలను హృదయానికి హత్తుకునేట్లుగా చెప్పగలిగిన శక్తి కవికి మాత్రమే ఉంటుంది.

సంస్కృత సాహిత్యాన్ని పరిశీలిస్తే అందులో మనకీ సుభాషిత సాహిత్యం అపారంగా కనిపిస్తుంది. మానవజీవితం ధర్మబద్ధంగానూ, నీతిబద్ధంగానూ ఉండాలన్న ఆకాంక్ష ప్రాచీన కవులకెంత గాఢంగా ఉండేదో అవగతమౌతుంది. వారికున్న సామాజిక స్పృహ ఎంతటిదో అర్థమౌతుంది. తెల్లవారి లేచింది మొదలు నిద్రపోయేవరకు వివిధ దశల్లో మానవుని వర్తనం ఎలా ఉంటే సమాజానికి హితకారిగా ఉంటుందన్న విషయాన్ని ఈ సుభాషితాలు వివరిస్తాయి. వ్యక్తి సంస్కారం ద్వారా సమాజసంస్కారానికి ఈ సుభాషితసాహిత్యం ఎంతగానో దోహదం చేస్తుంది.

సంస్కృత కవుల మాదిరిగానే తెలుగుకవులు కూడ సుభాషిత సాహిత్యాన్ని ఎంతో ప్రోదిచేశారని చెప్పవచ్చు. తాళ్లపాక పెద తిరుమాలాచార్యుల నీతిశతకం, ఇతర శతకాలు, స్వతంత్రంగా వెలువడ్డ సుభాషిత సాహిత్యం. భర్తృహరి సుభాషిత త్రిశతి మొదలైనవి అనువాదరూపంలో వెలువడ్డ సుభాషిత సాహిత్యం, సకల నీతి సమ్మతం మొదలైన నీతిపద్యాల సంకలనాలు సంకలిత సుభాషిత సాహిత్యం. అలాగే



ఆయా కావ్యాల్లోనూ సందర్భానుగుణంగా అర్థాంతరన్యాసాద్యలంకార రూపంలో తెలుగు కవులు కూడా సుభాషితరత్నాలను పొదివి తమ కావ్యాలకు శోభను కలిగించినారు. ఈ రీతిగా సంస్కృతంలో మూడువిధాలుగా కానవచ్చే సుభాషిత సాహిత్యం తెలుగులో కూడా విలసిల్లిందని చెప్పడంలో సందేహం లేదు.

ప్రస్తుతం అన్నమయ్య రచించిన సంకీర్తనల్లోని సుభాషిత వైశిష్ట్యాన్ని పరిశీలిద్దాం.

అన్నమయ్య రచించినవి ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలే ఐనా వాటిలో అనేక సామాజికాంశాలకు సంబంధించిన ఎన్నో సుభాషితాలను సందర్భానుగుణంగా చేర్చి తన సామాజిక స్పృహను ప్రకటించుకున్నాడు. సాధారణంగా సమాజంలోని వ్యక్తుల్లో కనిపించే కోపం, దురాశ, అత్యాశ, (లోభం,) స్వార్థం, మాత్సర్యం, దైన్యం, కామం, తృప్తి లేమి, చాంచల్యం, పరనింద, పరపీడనం, అప్పు చేయడం, స్త్రీవ్యామోహం, ఉపకారికి అపకారం చేయడం మొదలైన దుర్గుణాలను గూర్చీ; స్త్రీలు, తలిదండ్రులు, దాంపత్యం, గుట్టుతోడి బ్రతుకు, కలిమిలేములు, మాతృప్రేమ, బంధమోక్షాలు, బ్రతుకు అస్థిరత, ధనం, భగవద్భక్తి మొదలైన అంశాలను గురించీ అన్నమయ్య చెప్పిన సుభాషితాలు హృదయావర్జకాలు. తాను చూచిన సమాజంలోని చెడును దూరం చేసి మంచిని పెంచడానికి కవిగా అన్నమయ్యకు గల తహతహ ఎట్టిదో మనం అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య పై పేర్కొన్న వివిధాంశాలపై చెప్పిన సుభాషితాలను పరిశీలిద్దాం.

మానవుని అంతశ్శత్రువుల్లో కోపం ఒకటి. 'కి మరిభిః క్రోధోఽస్తి చేద్దేహినామ్' (కోపం ఉంటే మనను నాశం చేయటానికి వేరే శత్రువులు అక్కరలేదు) అని భర్తృహరి సుభాషితం. అన్నమయ్యకు కోపమంటే ఎంత

కోపమో ఆయా సందర్భాల్లో ఆయన చెప్పిన సూక్తులవల్ల అవగతమౌతుంది. కొన్నింటిని పరిశీలించండి.

చలముఁ గోపంబుఁ దనుఁ జంపేటి పగతులని
తెలిసినది యిది గదా తెలివి. 1-187

కోప మధికము సేయు కోరికలు. 1-146

కోపము విడిచినట్టి గుణమొక్కటి సుఖము. 2-159

కోపము మానితేను కోటిజపాలు సేయుట. 2-241

పొంచిన కోపము విడువక భోగము విడిచిననేమి. 2-55

సరవిఁ గోపించకుంటే జన్మమెల్లా సుఖమే. 3-414

కోటి చదువగవచ్చు కోపము నిలుపఁగరాదు. 2-474

అట్టె ఆరును అనలము నటను యెట్టైన నారదు యీ కోపము 3-325

మనసునఁ బొడమిన కోపము మనసునకంటెను ఘనమట. 4-44

కోపము మానినఁగాని కూడదు శాంతి. 15-326

కోపము దయ యెఱుగదు. 19-459

కోపము విడిచితేనే పాపము దానే పోవు. 4-196

అతికోప మేడ నుండు అజ్ఞాన మాడ నుండు. 4-351

కోపంలాగే మానవుల్లో ఉండే దుర్గుణాల్లో అత్యాశ ఒకటి. ఈ ఆశే అరిషడ్వర్గాల్లో పేర్కోబడ్డ లోభం. ఆశ పరిమితిలో ఉంటే ప్రమాదం లేదు. కాని పరిమితి దాటితే మానవుడెన్ని దుష్కార్యాలకైనా పాల్పడి సమాజానికి



ఎంతో హాని కలిగిస్తాడు. దీన్ని గురించి అన్నమయ్య నోట వెలువడిన సుభాషితాలను గమనించండి.

కడుపులోపలి పుండు కడలేని యాస. 1-104

అసలుఁగంబమిది యాశాదోషము
విసిగిన నూరక విడువదది. 1-180

సొరిది నాశ మానుట సోమపానము. 2-241

కనకముపై యాస కాదని పోదొబ్బితేనే
తనకు వేవేలు ఘోరతపముల ఫలము. 1-430

సిరులు దనకుండినా చేయి చాచు బరులకు. 3-90

కనకము దాటితేనే ఘనసుఖమున్నది. 3-309

చాలా ధనము గలిగి సంతలఁదిరియనేల. 3-413

ఈటు లేని సిరులెల్లా నింటిలోనే వుండఁగాను

కాసు వీధిఁబడియుంటే కైకొని యెత్తుదురు. 21-282

ఇల నాసలుడిగితే నిహమెల్లా సుఖము. 3-423

ఆస వొకటి యెంతైనా తనియదు. 4-95

ఆస యెచ్చోట నుండు నచ్చట దైన్యము నుండు. 4-351

అంగము యేడు జానలు ఆస కొండల పొడవు. 2-349

ఆస విడిచినఁగాని యధికసుఖము లేదు. 4-408

అన్నమయ్యకు సంసారమంటే ఎంతో రోత. అది అనేక బాధలకు నిలయమనీ, మానవునికి అదొక బంధమనీ అతని అభిప్రాయం. అనేక సందర్భాలలో ఆయన సంసారాన్ని గూర్చి చెప్పిన సూక్తులను చూడండి.

జగతిఁగట్టని కట్టు సంసారము. 3-51

పాము చెలిమి రంపపు సంసారము

గాముల మోచిన గంప యిది. 1-180

బలు సంసారము పాముతోడి పొత్తు సుండీ. 1-494

జమునోరిలో బ్రతుకు సంసారము. 2-199

చమురు తీసిన దివ్వె సంసారము. 1-199

భోగమూలమైనది యీ సంసారము. 3-91

ఆనిన సంసారమున నలయికలే పెక్కు. 4-80

వేడుకపడు సంసారమె విసిగించు వెనక. 10-56

సమాజంలోని మరో దుర్గుణం స్వార్థం. మానవుడీనాడు తాను, తన కుటుంబం వరకే ఆలోచిస్తున్నాడు కానీ సమాజక్షేమం గురించి ఆలోచించడంలేదు. వసుధైక కుటుంబ భావన మృగ్యమైపోతుంది. స్వార్థం వల్ల మానవుడు పరహితాచరణకు దూరం కావడమే కాక పరపీడనకు ఉద్యుక్తుడౌతాడు.

స్వార్థభావన వల్ల సమాజానికి కలిగే హానిని గుర్తించి అన్నమయ్య పలుచోట్ల స్వార్థాన్ని గర్హిస్తూ పరహితాన్ని గురించి ఆలోచించాల్సిన అవసరాన్ని గురించి సమాజాన్ని హెచ్చరిస్తూ పరహితాచరణ ఆవశ్యకాన్ని నొక్కిచెపుతాడు. ఈ విషయాన్ని ఆయన మాటల్లోనే చూడండి.

పందివలె తనుఁదానె బ్రదుకేటి సుఖము. 1-135

పరపీడ గావించి బతుకుటకంటే
పరహితము చేయు నాపదలె మేలు. 5-212



పరపీడ సేయుకంటే పాపము మరెందు లేదు
పరోపకారముకంటే బహుపుణ్యము లేదు. 1-443

పరుల మనసులకు నాపదలు గలుగఁగఁజేయఁ
బరితాపకరమైన బ్రదుకేలా. 1-302

ధరమీద గల ప్రాణితతుల నొప్పించక
అరయఁగ సముఁడగుటది యెఱుక. 1-378

అన్నమయ్యకు స్త్రీలయెడ ఎంతో గౌరవం కనిపిస్తుంది. స్త్రీపురుషులిద్దరూ సమానులేననీ, స్త్రీలు పురుషులతో సమానంగా గౌరవాదరాలు పొందాలనీ, స్త్రీలు కూడా రాజ్యమేలడం సబబేననీ, పూజ్యుల్లో స్త్రీలే మిక్కిలి పూజ్యులనీ అన్నమయ్య ఉద్ఘాటిస్తున్నాడు.

ఇలపైఁ బూజ్యులలోన నింతులే కడుఁబూజ్యులు. 3-551

పొలఁతులు జీవులే పురుషులును జీవులే

తలఁప భేదభావములే కాని

బలిమి స్వతంత్రముఁబరతంత్రమొకరికి

ఎలమి నిందులో జెల్లె హీనాధికములే."

"ఆటది రాజ్యమేలితే అది మంచిదే కాదా

చాటువగా మాకు నిన్ను సాధించనేటికి" 23-364

అనుకూలుడైన పతిని పొందిన స్త్రీదే మహాభాగ్యమనీ, అలగడం స్త్రీలకు సహజమనీ, స్త్రీలు గుట్టుగా ఉండాలనీ, స్త్రీలకు సిగ్గే అలంకారమనీ స్త్రీ స్వభావాన్ని చిత్రించే ఎన్నో సూక్తులను తన సంకీర్తనల్లో నిబంధించినాడు. కింది సూక్తులను గమనించండి.

గుట్టుతో నుండుటే మేలు గుణవంతురాలికి. 24–253

కాంతకును గుట్టుతోడి గంభీరమే సొమ్ము. 7–209

కొలఁది యిల్లాండ్లకు గుట్టు మూలధనము. 12–223

ఇల్లాండ్లయినవారు యెగసక్కేలాడుదురా
వుల్లాన గుట్టు సేసుకవుందురు గాక.
మట్టుతో నుండుటే మేలు మగువలకును. 12–443

అలిగేదే సహజము ఆఁడువారికి. 9–38

ఆటదానికి సిగ్గులే అందపుసింగారాలు. 13–308

ఎగ్గుసిగ్గు లేకుండితే నేటి వనిత. 13–349

కోపము పనికిరాదు కొమ్మలయెడలను
ఆఁటదానికిని సిగ్గే అంతటా నిండిన సొమ్ము. 7–209

ఓరుపే నేరుపు సుమ్మీ వువిదలకును. 7–248

ఎనసిన రమణుఁడు యింపుతోడ నొసఁగిన
చనవే సామ్రాజ్యము సతులకును. 12–304

మొగమెత్తి నాయకుఁడు మోహముతోఁ జల్లేటి
నగవే కోటిలాభము నాతులకును. 12–304

నిండి తొలఁకనివారు నెలఁతలు. 15–417

మగఁడు మన్నించిన మగువది భాగ్యము. 24–274

నిగిడి మగువ యెంత నేరుపరియైనాను
మగని కిచ్చకురాలై మనవలెను. 23–88



పతి దయ గలిగిన పడఁతిదీ భాగ్యము. 24–274

మగువ యెంతటిదైనా మగవానికిఁగిరుదే. 24–449

వనితకుఁ బతిమీఁది వలపే మూలధనము. 12–551

మగఁడు మన్నించేదాని మాటలెల్లాఁజక్కనే
సిరి గలిగినదాని చేఁతలెల్లాఁజక్కనే. 22–147

వెంటవెంట దిరిగేటి విభుఁడు గలిగితే
ఇంటిలోని ఇల్లాలి పుణ్యమేమి చెప్పవచ్చు. 7–147

మగనిపై బత్తి సేసే మగువ యొక్కరితె
తెగి పరలోకము సాధించీనట. 2–352

మాట జవదాటని మగవాఁడు గలిగితే
ఆఁటదాని భాగ్యమేమని చెప్పేదే. 7–147

పక్క వాయకుండేటి ప్రాణేశుఁడు గలిగితే
యెక్కువైన సతి సౌఖ్యమేమని చెప్పేదే. 7–147

కాంతలకు నొయ్యారపు గర్వమే బంగారము. 14–515

లలనల మనసులు లక్కవంటివి. 16–576

రామను గనుగొంటే గరగును రాయియైనాను. 17–247

దొరపాటి వనితలు దూరుదురా పతులను. 22–421

ఆడుజాతెల్లా నొక్కటే అందరికి నొక్క చాలే. 8–128

నేరుపు గల మగువ నెరుసులకుఁ జొరదు. 8–107

మగవానితో బలిమి మగువల కమరునా. 22–421

మానినుల అలకలు మాటలాడుదాఁకానే. 25-235

అధికసంపదలు మానవుణ్ణి అజ్ఞానిగా చేస్తాయనీ, ఎంత ధనమున్నా దానధర్మాలు చేసిన ధనమే స్థిరంగా నిలుస్తుందనీ, సంపదలవల్ల తృప్తిని పొందినవారు లోకంలో లేరనీ ప్రబోధిస్తాడు అన్నమయ్య.

అతిసంపదలు దేహి నజ్ఞానిఁజేయు. 2-260

సిరులెన్ని పెరిగినను చింతలే పెరుగు

తగిలి సంపదలచేఁదనిసినవారు లేరు
అగపడి దైవమానుషాలందు. 3-343

మూలధనమున్నా ముంచి దానధర్మములు
తాలిమితో నిచ్చినదే దాఁపురమై నిల్చును. 2- 260

లోకంలో అందరి అదృష్టాలు ఒక మాదిరిగా ఉండవు. ఒకడు బాగా కష్టపడతాడు. అతనికి అదృష్టం కలిసిరాదు. ఒకడు శ్రమించనే శ్రమించడు. వానికి అదృష్టం కలిసివస్తుంది. సుఖసంపదలు, పదవులు ఎన్నెన్నో అతణ్ణి వరిస్తాయి. ఈ అంశాన్ని అన్నమయ్య ఎంత చక్కగా చెపుతాడో చూడండి.

ఒక్కడు మోపు మోచు నొక్కడు గొలువు సేయు. 2-182

పాటెల్లా నొక్కచో నుండు భాగ్యమొక్కచో నుండు. 2-182

ఉపకారం చేసినవానిపై కృతజ్ఞతాభావం చూపాలి కాని వారికి అపకారం చేయడం అపరాధమని ఉద్బోధిస్తాడు అన్నమయ్య.

వెన్న వేసినవారిని వెస రాఁత వేయరాదు. 11-58

“పువ్వుల వేసినవారిఁ బూపల వేతురటవే. 17-392



“మించిన కృతఘ్నునికి మేలెన్నఁడును లేదు. 3-121

కొండంత మేలు సేసినవారిని కొడిమె లెన్న నేటికే. 5-85

జన్మనిచ్చిన తలిదండ్రుల యోగక్షేమాలను పట్టించుకోక పోవడం అన్నమయ్య దృష్టిలో కేవలం దోషమే కాదు అది కులభ్రష్టతతో సమానం.

“తఱిఁదతిఁబ్రేమపు తలిదండ్రులను
యెఱుఁగనిదే కులహీనతది” 1-263

తల్లిదండ్రులు తమ బిడ్డలపై చూపే ప్రేమను గూర్చి ఇలా అంటాడు.

పేరడిఁదల్లిదండ్రులు బిడ్డ లేమి సేసినాను

వోరుచుక ముద్దుసేసుకొందురు లోకమున. 3-97

తల్లికి లేని ముద్దు దాదికిఁగలదా. 3-167

బిడ్డలేమి యియ్యఁగాను ప్రేమముతోఁగన్నతల్లి
వెడ్డువెట్టి చన్నిచ్చి వెసఁబెంచును. 15-33

“ఆడి వచ్చిన బిడ్డని నపరాధిఁజేసిన తల్లి
యోడక యన్నము వెట్టకుండ వచ్చునా.” 2-214

పరనింద వీడితేనే మనస్సు సుఖంగా ఉంటుందని, పరదూషకునికి గతి లేదని అన్నమయ్య అభిప్రాయం.

“పరనింద విడిచితే భావమెల్లా సుఖము.” 3-414

“పరదూషకునకు పరమనాస్తికునకు
కరుణ లేనివానికి గతి లేదని యందురు.” 15-340

“తలకొన్న పరనింద తన పాలి మృత్యువని
తొలగినది యది గదా తుదగన్న ఫలము.” 1-181

నింద మాని యాస మాని నిర్మలచిత్తులయితే
వందడైన వుపవాసవ్రతములేలా. 4-423

అడవిలో మృగంగానైనా పుట్టి జీవించడం మేలుకాని, స్వార్థంకోసం ఇతరులను ఆశ్రయించడం కానీ, ఇతరులను పొగడడం కానీ కూడదనీ; పరస్తుతి వల్ల కలిగే పుణ్యంకంటే హరిని తిట్టడం వల్ల కలిగే పాపం మేలనీ అన్నమయ్య హెచ్చరిస్తున్నాడు.

అడవిలో మృగజాతియైనఁగావచ్చుఁగాక
వడి నితరులఁగొలువఁగవచ్చునా. 1-397

పసురమై వెదలేని పాటుపడవచ్చుఁగాక
కసివో నొరులఁబొగడఁగ వచ్చునా. 1-397

నేరం చేసినవాడైనా, పగవాడైనా శరణు జొచ్చినపుడు అతణ్ని రక్షించడం ధర్మమంటాడు అన్నమయ్య. భారతీయసంస్కృతిలో శరణాగతరక్షణ పరమధర్మం కదా!

“నేరమి చేసినవాడు నెమ్మి యింటికి వచ్చితే
మారుకొన నన్నియును మఱవవలె.” 15-288

“పగవాఁడైనవాఁడు బంటనని మొక్కితే
సొగసి లోగొని కృప జూడవలెను.” 15-288

“శరణుజొచ్చినవాఁడు సర్వాపరాధియైనాను
పరఁగఁదప్పులు మఱి పట్టఁదగదు.” 15-370



నా జాతి గొప్పది, నా కులం గొప్పది అని విఱ్ఱవీగడం తగదనీ, అన్ని కులాలూ సమానమేననీ అన్నమయ్య పేర్కొంటాడు.

“ఆతుమ సకలవ్యాపకమని తలపోసిన పిమ్మట
జాతియుఁగులాభిమానమును చర్చింపనే రాదు.” 1-47

“మెండైన బ్రాహ్మణుండు మెట్టుభూమి యొకటే
చండాలుఁడుండేటి సరిభూమి యొకటే.” 2-385

ఎక్కువ కులజుఁడైన హీనకులజుఁడైన

నిక్క మెరిగిన మహానిత్యుఁడే ఘనుఁడు.

పరార్థం ఆలోచించకుండా ఎప్పుడూ తన స్వార్థాన్నే ఆలోచించే కుక్షింభరులంటే అన్నమయ్యకెంత కక్కసమో కింది సుభాషితం తెలుపుతుంది.

“పందివలె తనుఁదానె బ్రదుకేటి సుఖము?” 1-135

ప్రపంచంలో మానవుని బ్రదుకు అశాశ్వతమనే సత్యాన్ని అన్నమయ్య ఎంత చక్కని సుభాషితరూపంలో చెపుతాడో చూడండి.

“పచ్చగరికె కాలము ప్రపంచములో బ్రదుకు.” 9-24

‘కలిమిలేములు కావడికుండ’లనే సామెతలోని భావాన్ని బోధించే అన్నమయ్య సుభాషితాలు గమనించండి.

కలిమిలేము లెల్లా కాలము స్వభావము. 3-328

“కలిమి గలదని వుబ్బవలదు
కడఁగి లేదని సగ్గవలదు.” 11-275

“పెద్ద దొరనని మీఱఁదగదు
పేదనని తా దాఁగఁదగదు.” 15-275

కలిమిలేముల మాదిరిగానే సుఖదుఃఖాలు కూడా ఒకటి తరువాత ఒకటి వస్తుంటాయి. ఈ రెండింటినీ మానవుడు సమభావంతో దర్శించినపుడే జీవితాన్ని సజావుగా నడుపుకో గలుగుతాడు. ఈ విషయాన్ని అన్నమయ్య మాటల్లో చూడండి.

" సుఖమును దుఃఖమును జోడుకోడెలు." 1-505

పున్నమామాసలు పుడమిలో బదుకులు

యెంత మేలుఁగీడే కాలము ఎప్పుడు నుండదు.

పట్టి చంపేటి వేళను పట్టము గట్టే వేళను
అట్టునిట్టు చలించని యాతఁడే సుఖి. 1-76

అప్పు ముప్పుకు కారణమని చెపుతూ అప్పు చేయకుండా జీవించండని బోధిస్తాడు అన్నమయ్య.

తనిసి యప్పులలోన దాఁగకుంటే మేలు. 3-447

అప్పు లేని సంసార మైనపాటే చాలు. 1-114.

అరిషడ్వర్గంలో మాత్సర్యం ఒకటి. మాత్సర్యమంటే ఈర్ష్య. ఇతరుల మేలు చూచి ఓర్వలేనితనమన్నమాట. ఇది అంతశ్శత్రువై మానవుని పతనానికి దారితీస్తుంది. కనుక అన్నమయ్య మాత్సర్యం కల జీవిని ఈసడించుకుంటాడు.

"సొరిది నితరుల మేలు చూచి సైపఁగలేక
తిరుగుచుండేటి కష్టదేహ మిది యేలా." 1-302

ఈసు విడిచినగాని యధికసుఖము లేదు. 4-408

మచ్చరము గలితేను మనసు లొక్కటి గావు. 25-417



మనస్సులో పాపచింతన ఉండటం కానీ, క్రియారూపంగా పాపకర్మలు చేయటంకానీ కూడదంటాడు అన్నమయ్య.

"పాపచింత మదిలోనఁ బారకుండా నిలిపితే
చేపట్టి దానములెల్లాఁ జేసినంత ఫలము." 1-430

"పాపము మానినయట్టి బదుకొక్కటె సుఖము." 2-159

బాధకు నోపనివాఁడు పాపము సేయనేల. 10-30 (పూర్వ)

మత్సరము లేకున్నను మనసే రామరాజ్యము. 2-362

అరిషడ్వర్గాలైన కామక్రోధలోభమోహమదమాత్సర్యాలు ఎంత నీచమైనవో ఈ క్రింది అన్నమయ్య సుభాషితాలు తెలియజేస్తున్నాయి.

మాలతనమువంటిది మతిఁదగులుఁగామము

అలరుముట్టువంటిది అంటుఁగ్రోధము

కేల నొదిగించు నెంగిలివంటిది లోభము

చుట్టుమద్యమువంటిది చొక్కించు మోహము

వట్టి మాంసమువంటిది వయోమదము

పుట్టిన భ్రమవంటిది పొదిగిన మచ్చరము.

పరస్త్రీ వ్యామోహమూ, కాముకత్వమూ సమాజానికి ఎంతో హానికరమైనవి. వాటిని గూర్చి అన్నమయ్య చెప్పిన సుభాషితాలు గమనించండి.

కాముకునికి సత్యంబులు గలవా యెందైనా. 25-386

కాముకునకు నీతి యెక్కడనైనాఁగలదా. 25-264

కాముకుడైనవానికి ఘనము కొంచెము లేదు. 23-391

పరకాంత నంటకుంటే బలుపుణ్యాలు సేయుట. 2-241

పొంచి కామాంధకారము పుణ్యము గానఁగనీదు. 3-30

ఎన్ని వేదాలు చదివి యెంత సోమయాజియైన
కన్నెలు వద్ద నుండఁగా కాంక్ష లేల తీరును. 16-492

సమాజంలో కుటుంబానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబంలోని సభ్యులందరూ కలిసి ఉన్నపుడే ఆ కుటుంబం సజావుగా ఉంటుంది. కుటుంబంలో భార్యాభర్తల అన్యోన్యత ఎంతో ప్రధానమైంది. దాంపత్యాన్ని గురించి అన్నమయ్య సూక్తులు గమనించండి.

సతతముఁబాయక జంటై వుండేది భాగ్యము. 24-274

కలసిమెలసి వుంటే కాపుర మీడేరుఁగాక. 7-336

వెలుచుఁదనాన నుంటే ప్రేమ పుట్టునా. 7-336

కలపుకోలు గలితే కాఁపురము లొనరును. 25-161

పైన పేర్కొన్న సుభాషితాలనన్నింటినీ జాగ్రత్తగా పరిశీలిస్తే అన్నమయ్యకు ప్రజల సామాజికాంశాలపై ఎంతటి స్పృహ, తపన ఉందో మనం గమనించవచ్చు. తాను రచించినవి అధ్యాత్మ కీర్తనలు, శృంగార కీర్తనలే ఐనా, వాటికి భగవద్భక్తియే మూలాంశమైనా అన్నమయ్య సామాజికాంశాలను మరవలేదన్నది సత్యం. కనుక అన్నమయ్య భక్తకవి మాత్రమేకాక ప్రజాకవి కూడా.

తి.తి.దేవస్థానం వారు ఇటీవల ముద్రించిన తాళ్లపాక పదసాహిత్యానికి సంబంధించిన 29 సంపుటాల్లోని సుభాషితాలు సుమారు 1700 వరకు



సేకరించి 'అన్నమయ్య సూక్తివైభవం' అన్న పేరుతో 2008లో ఒక గ్రంథం ప్రకటించినాను. వీటిలో అన్నమయ్యవి కాక పెదతిరుమలాచార్యులు, చినతిరుమలాచార్యులు చెప్పిన సుభాషితాలు కూడా ఉన్నాయి. ప్రధాన వ్యపదేశం చేత ఈ గ్రంథానికి 'అన్నమయ్య సుభాషితాలు' అనే నామకరణం చేయబడింది. ఈ విధంగానే తాళ్లపాక కవులందరి సూక్తులను సేకరించి ప్రచురించవలసిన అవసరం ఎంతో ఉంది. ప్రస్తుతం 'అన్నమయ్య సూక్తి వైభవం'లోని సుమారు 800 సూక్తులను నేను కావించిన సంస్కృతానువాదాలతో 'అన్నమయ్య సుభాషితాలు' అన్న పేరుతో ఈ గ్రంథాన్ని ప్రకటించడం జరుగుతుంది.

భారతీయ సంస్కృతికి మూలకందాలైన సత్యం, ధర్మం, అహింస, తితిక్ష మొదలైన ధర్మాల వైశిష్ట్యాన్ని తెలిపే ఈ 'అన్నమయ్య సుభాషితాలు' అన్న గ్రంథాన్ని పాఠకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఈ గ్రంథాన్ని వెలుగులోకి తెచ్చిన తి.తి.దే.యాజమాన్యాన్ని–ముఖ్యంగా –దేవస్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షులు శ్రీ కనుమూరి బాపిరాజుగారికి కార్యనిర్వహణాధికారులు శ్రీ ఎం.జి.గోపాల్ ఐ.ఏ.ఎస్ గారికి, సంయుక్త కార్యనిర్వహణాధికారులు శ్రీ పోలా భాస్కర్ ఐ.ఏ.ఎస్ గారికి నా కృతజ్ఞతాభివందనాలు.

**– రవ్వా శ్రీహరి**

# ముందుమాట

**వేంకటాద్రిసమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన ।**
**వేంకటేశసమో దేవో న భూతో న భవిష్యతి ॥**

అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు, కలియుగప్రత్యక్షదైవం అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి సప్తగిరులలో కొలువై వుండి తన భక్తులను అనుగ్రహిస్తున్నాడు. అయితే స్వామివారిని వివిధ కోణాలలో దర్శించి కీర్తించి సేవించి తరించిన ధన్యజీవులో అన్నమయ్య అగ్రగణ్యులు.

క్రీ.శ. 15వ శతాబ్దంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతునిగా జన్మించిన తాళ్ళపాక అన్నమాచార్యులు తన పదహారవ యేటనే స్వామివారి సాక్షాత్కారాన్ని పొంది సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టాడు. రోజుకొక్క సంకీర్తనకు తక్కువకాకుండా 32వేల సంకీర్తనలు రచించి పదకవితా పితామహుడయ్యాడు. అన్నమాచార్యుల సంకీర్తనలు సంగీతం, సాహిత్యం, భగవద్భక్తి మేళవించిన త్రివేణీ సంగమం. శ్రీనివాసమూర్తిని అన్నమయ్య కేవలం పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాలలో వినుతుడైన వైభవమూర్తిగా కూడా కీర్తిస్తూ ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలను రచనచేశాడు.

అన్నమయ్య ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలనే రచించినా అందులో అంతర్లీనంగా అనేక సామాజికాంశాలను సూక్తుల రూపంలో సందర్భానుగుణంగా ప్రయోగించి సామాజిక స్పృహను వ్యక్తీకరించాడు. తాను చూచిన సమాజంలోని చెడును దూరం చేసి, మంచిని పెంచడానికి కవిగా అన్నమయ్యకున్న ఆతురత ఎట్టిదో, సమాజం పట్ల ఆతనికున్న బాధ్యత ఎట్టిదో వీటి ఆధారంగా అవగతమవుతుంది.

అన్నమయ్య సాహిత్యంపై విశేష కృషిచేస్తున్న శ్రీ రవ్వా శ్రీహరిగారు ఇదివరకే అన్నమయ్య సంకీర్తనలలో ప్రయోగించిన క్లిష్టపదాలకు, అర్థవివరణలను ఇస్తూ "అన్నమయ్య పదకోశా"న్ని రచించారు.

అన్నమయ్య సంకీర్తనలను నిశితంగా పరిశీలించి వాటిలో అన్నమయ్య ప్రయోగించిన సూక్తులను వేరుచేసి "అన్నమయ్య సూక్తివైభవం" పేరుతో కూడా శ్రీహరిగారు ఒక గ్రంథాన్ని వెలువరించారు. ఆ గ్రంథంలోని సుమారు 800 సూక్తులను సంస్కృతంలోనికి అనువదించి ప్రస్తుతం "అన్నమయ్య సుభాషితాలు" అన్న పేర ఈ గ్రంథాన్ని వెలువరిస్తున్నారు. ఇంతటి మంచికార్యాన్ని నిర్వహించిన రవ్వా శ్రీహరిగారు అభినందనీయులు

ఈ గ్రంథం జిజ్ఞాసువుల, అన్నమాచార్యవాఙ్మయారాధకుల ఆదరాభిమానాలను, మన్ననలను పొందుతుందని ఆశిస్తూ...

*సదా శ్రీవారి సేవలో....*

కార్యనిర్వహణాధికారి.
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

# అన్నమయ్య సుభాషితాలు

అంగము యేడు జానలు అస కొండల పొడవు
**తనుః సప్తవితస్త్యాత్మా గిర్యాయామా తు సేహతా** **2-349**

అందని మాని పంటికి నాసపడవచ్చునా?
**అలభ్యస్య ఫలస్యార్థే కాంక్షయా కిం ప్రయోజనమ్?**
**దుష్ప్రాపే తు ఫలే కా వా పుంసామాశా మహీతలే?** **3-96**

అందని పంటి కఱ్ఱు చాఁచఁగా నేమి?
**అలభ్యే చ ఫలే లోభాత్ కిం వా కంఠప్రసారణైః?** **9-66**

అందరు రుచిగొనేటి అన్నము బహురోగికి
కందువ నజీర్ణమై కారించును
**రుచ్యమన్నం తు రుగ్ణస్య కురుతేఽజీర్ణతాం ఖలు** **15-136**

అక్కరకొదగని యర్థము
లెక్క లెన్నియైనా నేమి లేకున్న నేమి?
**అప్రాప్తస్త్వవసరే యోఽర్థ స్తేన కిం బహునాఽపిచ**
**(కిం తైరర్థైరవసరే నోపయుక్తాస్తు యే నృణామ్)** **3-456**

అట్టే ఆరును అనలము నీటను
యెట్టైన నారదు యీ కోపము
**శామ్యత్యేవానలో వార్భిర్నైవ కోపః కథంచన** **3-325**

అడవిలో మృగజాతియైనాఁగావచ్చుఁగాక
వడి నితరులఁగొలువఁగ వచ్చునా?
**మృగో భవత్వటవ్యాం వా నైవ సేవేతేతరాన్ జనాన్**
**(పరసేవా న కార్యైవ మృగజన్మ వరం వనే)** **15-86**

అడియాసలెల్లాఁబుణ్యముఁబాపమెఱుఁగునా?
**పుణ్యపాపే న గణయేత్ దురాశాపూరితో జనః** **2-11**

అతికోపమేడ నుండు అజ్ఞానమాడ నుండు
**అతికోపో భవేద్యత్ర తత్రాఽజ్ఞానం భవేన్నను?** **4-351**

అతి సంపదలు దేహి నజ్ఞానిఁజేయు
**అజ్ఞానినం పరం కుర్వంత్యధికాః సంపదో నరమ్** **2-260**

అనయము దుర్బలునికన్నమిడవలెఁగాక తనిసినవానికిఁదానేలా?
**అన్నం దద్యాద్దుర్బలాయ కింవా తృప్తాయ దీయతే?** **1-18**

అనలుఁడెప్పుడు సర్వభక్షకుఁడైతే నశుచిత్వము గలదా?
**అనలః సర్వభక్షోఽపి భవేత్కిమశుచిర్భువి?** **15-258**

అనయము సుఖ మేడ దవల దుఃఖ మేడది
తనువుపై నాస లేని తత్త్వమతికి
**తనావనాసక్తమతేస్తు తత్త్వ**
**మతేః సుఖం దుఃఖమథాపి నైవ** **2-19**

అనాథుల రక్షించేది అన్నిటాఁబుణ్యము గాదా?
**అనాథానాం రక్షణం తు పుణ్యం ఖలు మహత్తమమ్** **15-366**

అన్నిటిపై నున్నట్లు హరిపై నుండదు మతి
**న తాదృశీ హరౌ శ్రద్ధా యథాఽన్యేషు చ వస్తుషు** **4-124**

అనువుగ నక్షయపుణ్యము అది యేలా చెడును
పెనఁగెటి తన నీడవలెనె పెడవాయదు యెపుడు
**కృతం త్వక్షయం పుణ్యం ఛాయేవానుసరేత్సదా** **10-15**



అప్పటి సుఖమే కాని యటమీఁదెంచుకొనఁడు
ఉప్పతిల్లు జీవుని వుద్యోగాలిట్టివి
**సుఖం పశ్యతి తత్కాలే జీవో నైవ తతః పరమ్** **4-284**

అప్పు లేని సంసారమైన పాటే చాలు
**ఋణహీనస్తు సంసారో న్యూనోఽపి పరిగణ్యతే** **1-114**

అమరుల జన్మములు అసురజన్మములు
జమళిఁబుట్టినంతలో సరియౌనా?
**అమరా అసురాశ్చైవ సజన్మానోఽపి కిం సమాః?** **3-96**

అమ్మెడి దొకటి అసిమలోదొకటి
**స్థితమన్యత్ సేవకే తు విక్రేయం త్వన్యమేవ తత్** **1-483**

అమ్మేదొకటియు నసిమలోనిదొకటి
**విక్రీయమాణమన్యత్తు సేవకస్థమథాపరమ్** **16-327**

అరగునా దుర్బలున కరుదైన యన్నంబు
**దుర్బలేన తు భుక్తాన్నం ప్రభూతం నైవ జీర్యతి** **1-242**

అరచేతిలోని మాణికమైనా సరకు గాదు
**మాణిక్యం వా కరస్థం తు గణయేన్నైవ పూరుషః** **19-376**

అరయఁగ నేఁబది యక్షరములె పో ధరలోపల నిందాస్తుతులు
**పంచాశదక్షరేష్వేవ స్తుతిర్నిందా చ భూతలే** **2-76**

అరయ నాపన్నుని కభయమీవలెఁగాక ఇరవైన సుఖిఁగావనేలా!
**ఆపన్నాయాభయం దద్యాత్ కిం రక్షేత్ సుఖినం జనమ్?** **1-18**

అల చంచలము మానుటది యోగము
**చాంచల్యవర్జనం యోగః** **2–159**

అలమట గడించు నమృతముకంటే
కలపాటి తనకు గంజే సుఖము
**అమృతాత్ శ్రమసంపన్నాత్కాంచికా సులభా వరమ్**
**అతిశ్రమేణ సంప్రాప్తాదమృతాత్కాంచికా వరమ్** **4–455**

అల సముద్రమునైనా దాఁటవచ్చుఁగాక
వలరాజు నాజ్ఞ దాఁటవచ్చు నటవె
**సముద్రం వా తరేత్కింతు మదనాజ్ఞాం తరేన్నహి**
**(సముత్తరేత్ సముద్రం చ నైవాజ్ఞాం మదనస్య తు)** **16–425**

అల్లము బెల్లమౌనా?
**ఆర్ద్రకం కిం భవేద్గుడమ్?** **10–16**

అలయించి దొరకెడి అమృతపానముకంటె
అలమి పైకొనెడి చేఁదైన మేలు
**శ్రమేణ లబ్ధామృతపానతోఽపి**
**వరం స్వయం కట్వపి లబ్ధమేవ** **5–42**

అలిగేదే సహజము ఆఁడువారికి
**నారీణాం సహజః కోపః** **9–6**

ఆకటివానికి నన్నమే బ్రహ్మము
**అన్నమేవ పరబ్రహ్మ బుభుక్షోర్జగతీహ తు** **1–457**

ఆకడ జలధిలోఁతు ఆ జలధే యెరుగు
**సముద్ర ఏవ జానాతి సముద్రస్య త్వగాధతామ్** **4–121**



ఆకడ నావుఁగొంటే నావువెంట దూడయును
జోకలఁగొన్నట్టివారి సొమ్మే కాదా!
**క్రీతాయాం గవి వత్సశ్చ క్రేతురేవ ధనం ఖలు** **2–441**

ఆకలిగొన్నవానికి నన్నముపై నుండినట్టు
యేఁకట నుండవలదా యీశ్వరునిపై?
**బుభుక్షోరివ భోజ్యే తు స్యాదపేక్షేశ్వరే ఖలు** **15–45**

ఆకసపుమొయిలేడ అడవినెమలి యాడ?
**క్వ వా మేఘశ్చ నభసి క్వ వాటవ్యాం శిఖీ పునః** **9–49**

ఆకాశము పొడవు ఆకాశమే యెరుగును
**నభ ఏవ విజానాతి వైపుల్యం నభసః పునః** **4–121**

ఆఁటది సిగ్గుపడదా అందరిలోను
**రామా జనేషు జిహ్రేతి** **15–461**

ఆటదాని కోపమెంత?
**స్త్రియస్తాత్కాలికః కోపః** **13–241**

ఆఁటదానికి సిగ్గే అంతటా నిండిన సొమ్ము
**హ్రీరేవ భూషణం నార్యాః సర్వాంగానాం తు భూషణమ్** **7–217**

ఆఁటది రాజ్యమేలితే అది మంచిదే కాదా?
**యుక్తమేవ విభావ్యేత నారీభీ రాజ్యపాలనమ్** **23–364**

ఆఁడుదానికి సిగ్గులే అందపు సింగారాలు
**హ్రీరేవ భూషణం నార్యాః పరం సౌందర్యదాయకమ్.** **13–308**

ఆడ నేరిచితే మాట అమృతము గాదా?
**నైపుణ్యేన తు ప్రోక్తా వాగమృతం ఖలు భావ్యతే** **21-147**

ఆలిసొమ్ము మగనిదె కాదా?
**పత్యురేవ సతీధనమ్** **11-118**

ఆవటించు సూర్యునికి నంధకారమెదురా?
**రవిం ప్రకాశమానం తు కిం కరిష్యతి తామసమ్?** **2-72**

ఆవల నెవ్వరు లేని అడవిలోని వెన్నెల
కావిరిఁగాసె నేమి కాయకున్న నేమి?
**అటవ్యాం జనశూన్యాయాం కిం వా చంద్రికయా ఫలమ్? 3-456**

ఆస ఒకటి యెంతయినా తనియదు
**నాస్త్యేవ తృప్తిరాశాయాః**
**(ఆశా తృప్తిం న భజతే)** **4-95**

ఆసగలవానికి అందరితో వినయాలు
**ఆశావాన్ పురుషః సర్వైర్వినయేన ప్రవర్తతే**
**(ఆశావతో వినీతిః స్యాత్ ఆశావాన్ వినయాన్వితః)** **8-129**

ఆసతోఁజూడని చూపు అంటుకొనదు
**ఆశావిదూరా దృష్టిస్తు నైవ లగ్నా భవేజ్జనే** **12-358**

ఆస యెచ్చోట నుండు నచ్చట దైన్యమునుండు
**ఆశా యత్ర భవేత్తత్ర దైన్యం భవతి నిశ్చయమ్**
**(యత్రాశా తత్ర దైన్యం చ)** **4-351**



ఆసలఁజిక్కినవాఁడు అవుఁగాము లెరుగునా?
**ఆశాబద్ధః పుమాన్ కిం వా సదసజ్జానాతి కర్మ తు?**
**ఆశాసు లగ్నః సదసత్ కిం వా జానాతి పూరుషః?** **16-274**

ఆసలకుఁదనివేది ఆనలకు మితియేది?
**ఆశానాం తు మితిర్నాస్తి నాస్త్యాజ్ఞానాం చ భూతలే** **21-102**

ఆస విడిచినగాని అధికసుఖము లేదు
**ఆశాత్యాగేఽధికం సుఖమ్** **4-408**

ఇంట గెలిచికా నీవు రచ్చ గెలిచేది
**జిత్వా తు స్వగృహే పూర్వం జీయతే హి బహిస్తతః** **8-1**

ఇందరిపై సూర్యుఁడు యెండలు గాసితేను
అందుకొన్న కిరణాలు అరగిపోయినా.
**సర్వత్ర సూర్యే తపతి స్వకీయా-**
**న్యుస్రాణి కిం వా లఘుతాం వ్రజంతి?** **15-22**

ఇక నేల పోయిన నీళ్లకుఁగట్ట
**సేతుబంధేన కింవా ను గతస్యోదకసంతతేః** **21-282**

ఇనుమేమి పసిఁడేమి యెంచి చూచితె
మనసు దెలిసిన నిర్మలునికి?
**నిర్మలస్య మనోజ్ఞస్య స్వర్ణం చాయః సమే ఖలు** **10-48**

ఇలఁబక్షు లాకాశాన కేఁగితే దేవతలా?
**దేవతాత్వం ప్రపద్యంతే నభోయానేన కిం ఖగాః?** **15-56**

ఇల క్షేత్రవంతునికి నెందూ దరిద్రము లేదు
**క్షేత్రవాన్ న దరిద్రః స్యాత్** **2-237**

ఇల నాసలుడిగితే నిహమెల్లా సుఖమే
**ఆశాత్యాగే తు పుంసామిహలోకః సుఖావహః** **3-414**

ఇల నాచారవంతున కే పాపమును లేదు
**ఆచారశీలినః పుంసో న పాపం విద్యతే ఖలు** **2-254**

ఇలపై పూజ్యులలోన నింతులేక దుఁబూజ్యులు
**భువి పూజ్యాసు మహిళాః పరం పూజ్యా న సంశయః** **3-551**

ఇల్లాండ్లైనవారు ఇంటిలో నుందురుగాక
పెల్లునఁజేత లంగడిఁబెట్టుకొందురా?
**గృహిణ్యః సంతు గేహేషు న తత్కృత్స్నం బహిర్భవేత్** **28-90**

ఇల్లెల్లాఁబైడి ఘనున
కా మెయి భోగించఁదీరదాతని కేప్రొద్దును
**సర్వత్ర కాంచనం గేహే భోగాయ సమయో నహి** **15-286**

ఇహములో తృణములు యెండినా యోగ్యములాయ
బహి నిర్జీవపుమేను పనికిరాదు
**భవంతి యోగ్యాని తృణాని శుష్కా-**
**న్యపీహ నిర్జీవతనుస్తు నైవ** **4-82**

ఈ కడ కామధేనువు కియ్యరాని వున్నవా?
**కిమదేయం కామధేనోః?** **3-401**



ఈసు విడిచినగాని యిహము లేదు
**ఈర్ష్యాత్యాగం వినా నేహ సుఖం విద్యేత దేహినః**
**ఈర్ష్యాత్యాగేనైహికం సుఖమ్** **4-408**

ఉప్పతిల్లుఁగోవిలకు నొగి వసంతకాలము
చెప్పుదురా యెవ్వరైనఁ జెలఁగి యేఁటేఁటను
**మధ్వాగమం కోకిలాంస్తు వర్షే వర్షే వదేత్ కః?** **9-27**

ఎంగిలిబూరె గడుగగ మరి యేల?
**ఉచ్ఛిష్టస్య త్వపూపస్య క్షాళనం చ నిరర్థకమ్.** **2-494**

ఎంచఁగ భూమి యొక్కటే యేలిన రాజులెందరో
పొంచి వారివెంటఁబోవదాయను
**ఏకా చ భూమిర్బహవశ్చ భూపాః**
**పరంతు సా నాఽనుజగామ భూపాన్** **2-172**

ఎండ దాఁకక నీడ హితవెఱుఁగ రాదు.
**ఆతపేన వినా నైవ చ్ఛాయాయా జ్ఞాయతే సుఖమ్** **1-11**

ఎండ లేని నాటి నీడ యేమి సేయనే?
**కో లాభశ్ఛాయయా తస్మిన్ దినే యత్రాతపో నహి** **5-55**

ఎంత సేసినాఁజక్కెర యేల తీపు మాను?
**మాధుర్యహీనా కిము శర్కరా స్యాత్?** **11-118**

ఎంత తొండమున్నా దోమ యేనుగవునటే
**మహత్యపి కరే కింవా మశకో గజతాం వ్రజేత్?** **7-191**

ఎంత విభవము గలిగె నంతయును నాపదని
చింతించినది గదా చెడని జీవితము
**విభవానుగుణా విపన్నరాణా-**
**మితి చింతా యది జీవనం సుఖమ్** **1-181**

ఎంత వెలుగునకు నంతే చీఁకటి
**యావత్తేజస్తావత్తిమిరమ్** **3-566**

ఎంత సంపదకు నంతాపద
**నరస్య యావతీ సంపత్తావతీ చ విపన్నను** **3-566**

ఎక్కినట్టివాని కేనుగ గుజ్జన్నమాట
**ఆరూఢవతః పుంసః ప్రహ్వా ఏవ గజః ఖలు** **9-272**
**గజారూఢస్య తావత్తు గజః ప్రహ్వో భవేన్నను** **11-47**

ఎక్కువ కులజుఁడైన హీనకులజుఁడైన
నిక్కమెరిగిన మహానిత్యుఁడే ఘనుఁడు
**ఉచ్చే కులే వాఽథ కులే చ నీచే**
**జాతోఽపి తత్త్వజ్ఞనరో మహాత్మా** **1-318**

ఎగ్గుసిగ్గు లేకుండితే నేఁటి వనిత?
**హ్రియా విరహితయా తు కాంతయా కిం మహీతలే?** **13-349**

ఎదుటి చందురుకందు
నాదించే కన్నులు తన నలుపులెంచీనా
**అక్షీణి చంద్రస్య కళంకమేవ**
**పశ్యంతి, న శ్యామగుణం స్వకీయమ్** **22-17**



ఎ ద్దే మెఱుఁగు నడుకుల చవి
**వృషభః కిం విజానాతి పృథుకానాం రుచిం పునః?** **1-87**

ఎనయ కాముకుని కింతులే బ్రహ్మము
**రమణ్యస్తు పరబ్రహ్మ కాముకానాం జగత్యథ** **1-457**

ఎనసిన రమణుఁడు యింపుతోడ నొసఁగిన
చనవే సామ్రాజ్యము సతులకును
**పతీనాం పరమః స్నేహః సామ్రాజ్యం స్త్రీజనస్య తు** **12-304**

ఎన్నికెనుఁగొడుకులు యెందరు గలిగినాను
యిన్నిటా ధర్మపరుఁడే యీడేరును
**సుతేషు నైకేషు భవత్స్వపీహ**
**ధర్మే రతస్త్వేవ జయేదసంశయమ్** **2-260**

ఎన్ని వేదాలు చదివి యెంత సోమయాజియైన
కన్నెలు వద్ద నుండఁగా కాంక్షలేల తీరును?
**వేదజ్ఞః సోమయాజీ చ పార్శ్వకన్యాస్వనిస్పృహః** **16-492**

ఎప్పు డే బుద్ధి పుట్టునో యెరుగరాదు
**కదా వా కీదృశీ బుద్ధి ర్జాయతే నైవ పూరుషే** **4-383**

ఎలమితోఁగురూపి నెంత సింగారించినాను
అలయికలే కాని అందము గాదు
**భూషితోఽపి కురూపీ కిం సౌందర్యమధిగచ్ఛతి?** **15-380**

ఎలమినెవ్వరి భాగ్యమెట్లు దెలియఁగవచ్చు?
**కథం వా జ్ఞాయతే భాగ్యం కస్యచిద్ధరణీతలే?**
**(కో వా ను జానాతి నరస్య భాగ్యమ్)** **18-199**

ఏ కడ మదము యెగ్గులెరుఁగునా భువి
**గుణం మత్తో న జానాతి** **13–189**

ఏటినడు మడచితే నేఱు రెండౌనా?
**జలమధ్యే కరాఘాతే తటినీ కిం ద్విధా భవేత్!** **9–75**

ఏనుగులతోడ నేల యేలాటాలు?
**పరిహాసా గజైః కిం వా?** **11–131**

ఏ పురాణముల నెంత వెదకినా
శ్రీపతిదాసులు చెడరెన్నఁడును
**దాసానాం శ్రీపతేర్హానిః పురాణేషు నతు శ్రుతమ్** **2–88**

ఏరుండఁగాఁగాలువఁబొగడేవు
**సరస్వతీం విహాయాథ సరః శంససి కిం వృథా?** **16–422**

ఏవలన నరుఁడు లేక యెద్దే తా దున్నునా?
**వినైవ కర్షకం కిన్ను వృషభః కర్షతి స్వయమ్?** **2–130**

ఒంటిఁజీకటి వెలుగు నుండునా యెందైనను?
**తమస్తేజశ్చ కుత్రాపి సమేతే భవతః కిము?** **9–38**

ఒక విత్తు వెట్టితే వేరొకటేల మొలచును?
**ఏకస్మిన్ బీజ ఉప్తే తు రోహేదన్యాంకురః కథమ్?** **3–123, 4–42**

ఒకరి బుద్ధులు వేరొకరికి పనికిరావు
**ఏకస్య మతయోఽన్యస్య నోపయుక్తా ధరాతలే** **4–390**



ఒకరి సొమ్ము వేరొకరికి దక్కునా?
**ధనమన్యస్య నైవాన్యైర్లబ్ధుం జగతి శక్యతే** **22–481**

ఒకరు చేసిన భాగ్య మొకరికి నేల వచ్చు?
**నాన్యస్య భాగ్యం ఖలు విందతేఽన్యః?** **14–571**

ఒక్కడు మోపు మోచు నొక్కఁడు కొలువు సేయు
**కశ్చిత్తు భారం వహతి ప్రభుతాం వహతి కశ్చన** **2–182**

ఒక్కరు నోచిన సొమ్ము లొకరికి నేల వచ్చు?
**ఏకస్య భాగ్యమన్యేన కథం వా లభ్యతే నను?** **11–30**

ఒక్కొక్క యడుగే వొగి ముందరఁబెట్టితే
యెక్కువై కొండైనా నెక్కుఁగొనకు
**ఏకైకం పదం గత్వా క్రమేణారోహతే గిరిమ్** **1–426**

ఒట్టిన కొండలు రాళ్లనొగిఁబాసి వుండునా?
**శిలావిరహితాః కింవా శైలాః స్యురవనీతలే?** **13–362**

ఒదిగి మూలనుండితే వూరివారు మఱతురు
వదల కెందున్నా మఱవఁడు దేవుఁడు
**దూరే స్థితం గ్రామజనస్తు విస్మర–**
**త్యథైవ దేవో న హి కుత్రచిత్ స్థితమ్** **15–52**

ఓడలు బండ్ల వచ్చు నొక్కవేళ
**నావః కదాచిదాయాంతి శకటేషు పునర్భువి** **24–101**

ఓరుపె మూలధనము వువిదలకు
**క్షమా మూలధనం స్త్రియః** **8–228**

ఓరుపే నేరుపు సుమ్మీ వువిదలకు
**క్షమా ఖలు గుణః స్త్రీణామ్** 7-248
**స్త్రీణాం క్షమైవ నైపుణ్యం భావ్యతే పండితైః ఖలు** 18-469

ఓర్పుకంటె సుఖమొకటిగద్దా
**న తితిక్షాసమమస్తి సౌఖ్యదమ్** 4-406

ఓపలేని భారము వొడిఁగట్టుకోనేల?
**దుర్భరం కార్యభారం తు స్వీకరోతి నరః కథమ్?** 13-365

కంచపు సంసారము గడుచుటే జ్ఞానము
**భుక్తిప్రధానసంసార తరణం జ్ఞానమిష్యతే** 4-346

కంతుఁడు సేసిన మాయ గడవరాదు
**మన్మథేన కృతాం మాయాం వ్యత్యేతుం నైవ శక్యతే** 29-365

కందు లేని సుఖము కలనైన లేదు
**సుఖం దుఃఖవిహీనం తు న స్వప్నేఽపి భవత్యుత** 1-340
**దోషహీనం సుఖం చైవ స్వప్నేఽప్యత్ర న దృశ్యతే** 1-340

కడఁగ నేఁటికి నెంగిలిబూరెలు
**ఉచ్ఛిష్టమధురాపూపశుద్ధ్యా కిం వా ప్రయోజనమ్** 3-257

కడఁగి దరిద్రుని మాట కలవాని కింపు గాదు
**న రోచతే దరిద్రస్య వచనం ధనినే ఖలు**
**దరిద్రస్య వచః కింవా రోచతే ధనినే భువి?** 2-247



కడఁగి యేనుగుమీఁదఁగాయు యెండొకటే
పుడమి శునకముమీఁదఁబొలయు నెండొకటే
**తాపస్తు ప్రసరన్నాగే సారమేయే సమః ఖలు** 2-385

కడలేని యేరైనాఁగట్టి వేయవచ్చుఁగాక
వడినాస మూట గట్టవచ్చునటవె
**నదీమనంతాం సుశకం తు బద్ధు-**
**మాశాం తు మూతే భువి నైవ సాధ్యమ్** 16-425

కదుఁగోపినైనాను కని పొగడుట మేలు
**కోపశీలేఽపి సందృష్టే వరం తస్య ప్రశంసనమ్** 26-275

కడుపులోపలికి మింగిన రత్నము
కడుచోట్ల వెదకఁగనేల?
**నిగీర్ణముదరే రత్నం బహుత్ర మృగయేత కిమ్?** 15-151

కడుపులోపలి పుండు కడలేని యాస
**అత్యాశా తూదరే వ్రణమ్** 1-104

కడుపు నిండొకఁడు లోకము దనిసె నను
కడుపు వెలితైనఁగడమను నొక్కఁడు
**పూర్ణే స్వకుక్షౌ భావ్యేత సర్వో లోకః సుఖీతి చ**
**రిక్తే స్వకుక్షౌ భావ్యేత దుఃఖీ సర్వోఽపి భూతలే** 4-4

కదిసి కోరినను గతకాలంబు వచ్చునే?
**ప్రార్థితోఽపి గతః కాలః సమాగచ్ఛతి కిం పునః?** 10-49

కపటము లేక మదిఁగాతాళము వొడమదు
**కాపట్యం చేన్న మనసి కోపో నైవోపజాయతే** 27-294

కనకము దాటితేనే ఘనసుఖమున్నది
**ఉపేక్షితే తు కనకే ప్రాప్యతే సుమహత్ సుఖమ్**
**(సుఖం తస్యైవ యో హేమ గణయేన్నైవ శాశ్వతమ్)** 3-309

కనకముపై యాస కాదని పోదొబ్బితేనే
తనకు వేవేలు ఘోరతపముల ఫలము
**ఆశా నిరస్తా యది కాంచనే స్యాత్**
**ఫలం చ లభ్యేత తపఃశతానామ్** 1-430

కనక మిత్తడితోడ కలియ సరి చూచితే
అనువవునా అది దోష మవుఁగాక
**కాంస్యేన తులనా హేమ్నో న యుక్తా దోష ఏవ సా** 2-17

కనుఁగవ కింపైతేను కడుపున కింపౌను
**అక్ష్ణోస్తు సుందరం వస్తు రమ్యమేవోదరస్య చ** 24-317

కన్నదెల్లా చూచితే కడునాస లుప్పతిలు
**అత్యాశా సంభవేన్నూనం దృష్టం యది మనోగతమ్** 4-516

కన్నుల యెదుట నున్న కాంచనముపై మమత
వున్నంత తడవు మోక్ష మొనగూడదు
**స్వర్ణే తు మమతా యావత్ తావన్మోక్షో న లభ్యతే**
**(యావచ్చ కాంచనే కాంక్షా తావన్మోక్షో న లభ్యతే)** 3-203

కన్నులు గొప్పలైతే చక్కదనాలకు మేలు
**నేత్రాణి చేద్విశాలాని ముఖం భవతి సుందరమ్** 18-56



కన్నులు గొప్పలయితే మొగము చక్కనై మించు
**అక్షీణి చేద్విశాలాని భృశం సంశోభతే ముఖమ్** 26-552

కప్పురాలు మాటలు కారాలు చేఁతలు
**కర్పూరశీతలా వాణీ క్రియా తు క్షారరూపిణీ** 27-472

కమ్మరఁగమ్మరఁగామ భోగములు
నమ్మి తిరుగుటే నరకమది
**కామభోగేషు విశ్వాసాత్ స్థితిర్నరకమేవ చ**
**కామభోగాంస్తు విశ్వస్య ప్రవృత్తిర్నరకం ధ్రువమ్** 1-263

కర్మానుగుణము కాలము
ధర్మానుగుణము దైవము
**కాలః కర్మానుసారీ చ దైవం ధర్మానుసారి చ** 3-109

కలపుగోలు గలితే కాపురము లమరును
**సౌహిత్యే సతి దాంపత్యం సుసంపన్నం భవేత్ ఖలు** 25-161

కలయఁజీకటియైతేఁగాని దీపమిడుకోడు
**సంవ్యాప్తే తు తమోజాతే దీపో నాపేక్ష్యతే ఖలు** 4-37

కలయ నేర్చినవాఁడు గర్వములు చూపఁడు
**విజ్ఞో న గర్వీ భవతి** 8-382

కలలోపలి సంభోగము ఘనమగు సంపదలిన్నియు
**మహత్యః సంపదః సర్వాః స్వప్నసంభోగసమ్మితాః** 2-133

కలిగిన యాస యే కాలమున ముదుసును
**సముత్పన్నా తు ఖల్వాశా క్రమతో వర్ధతే నృణామ్** 10-35

కలిమిఁజంద్రుని రాక కలువపువ్వులకును
తెలిపిరా యెవ్వరైన దినదినమునకు
**చంద్రోదయం కువలయేభ్యో వక్తి కోవా దినే దినే** **9-27**

కలిమికొలఁదియే గర్వము
**సంపత్ప్రమాణో గర్వః స్యాత్** **21-369**

కలిమి గలదని వుబ్బవలదు కడఁగి లేదని సగ్గవలదు
**భాగ్యే సతి న తుష్టః స్యాత్ దారిద్ర్యే దుఃఖితో న చ** **11-275**
**సంపదస్తీతి గర్వం మా భజ నాస్తీతి దీనతామ్** **15-275**

కలిమి గలవారిని కాదు కూడ దనరాదు
**నైవాక్షిపేత్సంపదాఢ్యాన్** **25-414**

కలిమి గలవానికి కడమ లేదు
**సంపద్వతో న హానిః స్యాత్** **2-237**

కలిమి గలవానికి కడమ లేదు
**న న్యూనతా ధనవతః** **2-237**

కలిమిఁజంద్రుని రాక కలువపువ్వులకును
తెలిపిరా యెవ్వరైన దినదినమునకు
**నివేద్యతే కేన దినే దినే పున-**
**శ్చంద్రోదయస్తూత్పలకుట్మలేభ్యః** **9-27**

కలిమి ముందు వెనుక గాననియ్యదు
**సంపద్విమోహితో నైవ గుణదోషౌ ప్రపశ్యతి?** **19-459**



కలిమి యొక్కనికి కడు లేమి యొక్కనికి
**ప్రభూతధనమేకస్య దారిద్ర్యమపరస్య తు** **15-130**

కలిమిలేము లెల్లా కాలము స్వభావము
**సంపన్నతా చ దారిద్ర్యమిమే కాలస్వభావజే** **3-328**

కలిసి పాయుటకంటే కడల నుండితే మేలు
**మిళిత్వా తు వియుక్తేశ్చ వరం దూరే స్థితిః ఖలు** **20-125**

కసవుకట్టలు వేసి కాదా గోవులచేత
కొసరుచుఁబాలిప్పించుకొనేది
**తృణపూలాని దత్వా తు ధేనుభ్యో లప్స్యతే పయః** **15-282**

కాంతలకు నొయ్యారపు గర్వమే బంగారము
**స్త్రీణాం విలాసగర్వస్తు భూషణం పరమం ఖలు** **14-515**

కాంతల పొందొల్లకుంటే ఘనదుఃఖమే లేదు
**కాంతాసంగే పరిత్యక్తే నైవ దుఃఖం నృణాం భువి** **4-196**

కాకమువల్లఁబుట్టదా ఘనమైన యశ్వత్థము?
**జాయతే ఖలు కాకేన మహానశ్వత్థపాదపః!** **15-285**

కాఁకల విటుల చూపు కాంతలపై నుండినట్టు
యేఁకట నుండవలదా దేవునిమీఁదటను
**దృష్టిర్విటానాం రమణీష్వివాథ**
**కిం వా తథా స్యాన్న భువీశ్వరే చ?** **15-46**

కానవచ్చిన పనికి కైదివ్వె లిఁకనేల?
**దృష్టే తు నేత్రవిషయే కరదీపేన కిం పునః?** **20-568**

కానని యజ్ఞానులకు కర్మమే దైవము
**కర్మైవ దైవమజ్ఞస్య** **1-483**

కాని పని సేయకుంటే కాయమే సుఖము
**అకార్యే త్వకృతే లోకే దేహ ఏవ సుఖంకరః**
**(అకృత్యం క్రియతే చేన్న కాయ ఏవ సుఖంకరః)** **3-414**

కాపై మిడుగురుఁబురువులఁగడచునె చీకట్లు
**తమాంసి ధ్వాంతమణిభిరపయాంతి నిశాసు కిమ్?** **10-15**

కామధేను వున్నచోట కరువేల యుండు?
**కామధేనుస్తు యత్రాస్తి క్షామం భవతి తత్ర కిమ్?** **15-109**

కామాతురునకు కర్మానుష్ఠానమేది?
**కామాతురస్య నైవాస్తి కర్మానుష్ఠానసక్తతా** **25-205**

కామాతురమునఁగలిగిన కాఁకలు
ఆమని పన్నీట నారీనా
**కామాతురస్య తాపో న శామ్యేచ్చందనవారిణా** **9-113**

కాముకునికి సత్యంబులు గలవా యెందైనా!
**న కాముకః సత్యవాక్యః** **25-386**

కాముకునకు నీతి యెక్కడైనాఁగలదా?
**నైవ నీతిః కాముకస్య** **26-264**

కాముకుని తలపోత కాంతపై నుండు
**కామిన్యామేవ లగ్నం స్యాత్ కాముకస్య మనః సదా** **15-380**



కాయము తని వందదు గర్వము భయమందదు
**కాయస్య తృప్తిర్నాస్త్యేవ గర్వస్యాపి తథా భయమ్** **27-240**

కారుకమ్మే వానలోనఁగడఁగి పుట్టినయట్టి
నీరు బుగ్గ లొకచోట నిజమయ్యీనా
**వర్షాజలే బుద్బుదాని కిం స్థిరాణి భవంతి ను** **24-111**

కారుచిచ్చయినాఁ దొలుకరివానచే నారు
**శ్రావణే వర్షధారాభిర్దావాగ్నిరపి శామ్యతి** **10-104**

కాలమేమి సేసేని కర్మమేమి సేసేని
యేలిన శ్రీరమణుఁడె యెదనుండఁగా
**హృదిస్థే శ్రీహరౌ కాలః కర్మ చైవ కరోతి కిమ్?** **10-43**

క్రిందు పడి మఱికాని గెలుపెఱుఁగరాదు
**విజయో నైవ సుప్రాపో నరస్యాపజయం వినా** **1-47**

క్రియ గలవానికిఁగా క్రింది మీది విచారాలు
**క్రియావతో జనస్యేహ సదసద్భావనాః ఖలు** **8-129**

కుడిచి వేసిన పుల్లె కుడువఁగా గాదు
**భుక్త్వోజ్ఝితం భుక్తిపత్రం న యోగ్యం భుక్తయే పునః** **2-494**

కుత్సితుని నెటువలె గుణిఁజేసేదయ్యా!
**కుత్సితం పురుషం కుర్యాత్కథం వా గుణశాలినమ్?** **10-16**

కులమెంత గలిగిన కూడించు గర్వంబు
**కులీనతా నరస్యేహ గర్వం జనయతే పరమ్** **3-322**

కుప్ప నూరుచులు కసవు కొఱకా
**తుషార్థం కిం ధాన్యకషణమ్?** **1-115**

కుమ్మరవాఁడు లేకుండా కుండ దాఁబుట్టునా?
**కుంభకారం వినా కింవా ఘట ఉత్పద్యతే స్వయమ్?** **2-130**

కుమ్మరికి నొక యేడు గుదియ కొకనాడవును
**వత్సరః కుంభకారస్య కాష్ఠస్య దివసః ఖలు** **1-64**

కూడు వండుట గంజికొఱకా?
**అన్నస్య పచనం కింవా కాంజికార్థం విధీయతే?** **1-115**

కూర వండి కసవేరఁగూడదు
**శాకం పక్త్వా పునస్తస్మిన్ తృణం తు న గవేషయేత్**
**(పక్వే శాకే తు కోఽర్థః స్యాత్ తృణస్యాథ గవేషణే)** **19-427**

కూరిమి గలుగుచోట కోపమేమి సేయునే?
**కిం వా కరోతి కోపస్తు యత్ర స్నేహః స్థిరః పునః** **18-364**

కూరిమి మాటలాడితే ఊరేల్లాఁజుట్టాలే
**ప్రేమ్ణా సంభాషణే సర్వే జనా బంధవ ఏవ ను** **14-62**

కూరిమి గలితేఁజాలు కోపించినా మేలువో
**స్నేహే సతి తు కోపస్తు యుజ్యతే నహి దోషభాక్** **20-93**

కూరిమి కలిగితేను కొట్టినాఁగోపము లేదు
**తాడనేఽపి న కోపః స్యాత్ స్నేహే సతి నృణామిహ** **8-429**



కూలిచ్చినవారు పనిగొనక విడుతురా?
**భృతిం దత్త్వా న కిం సేవ్యో నియోజయతి కర్మణి?** **8-184**

కొంచెపు నాస్తికునికి గురుఁడు దైవము లేదు
**నాస్తికస్య గురుర్నైవ నైవ దైవం తథైవ చ** **15-103**

కొండంత మేలు సేసినవారిని కొడిమె లెన్ననేటికీ
**గర్హణం నైవ యుక్తం స్యాదత్యంతహితకారిణామ్** **5-85**

కొండ దవ్వుట యెలుక కొరకా?
**కిం ఖన్యతే మూషకార్థం పర్వతో యత్నతో మహాన్** **1-115**

కొంతభూమి నటు చీఁకటి నిండినఁ
గొంతభూమి వెన్నెలఁగాయు
**తమస్తు కుత్రచిద్భూమౌ కుత్రచిచ్చంద్రికా పునః** **3-346**

కొంతైనా నినుముతోఁగూడునా కనకము?
**అయసా మేళనం హేమ్నో లేశతోఽపి భవేత్కిము?** **7-254**

కొందరు తిట్టుదురూ కొందరు దీవింతురు
చందపు సంసారపు జాడలివి
**క్వచిదాశీః క్వచిన్నిందా జగతోఽసౌ స్థితిః ఖలు** **10-13**

కోటి చదువగవచ్చు కోపము నిలుపగరాదు
**పఠేద్వా కోటిశో విద్యా న నియచ్ఛేన్నరః క్రుధమ్** **2-474**

కోటివిద్యలు కూటికొరకే
**సర్వవిద్యాస్తు భుక్తయే** **4-339**

కోపగించుకొననేల కోరి వేఁడుకొననేలా?
**కుప్యతే కిం? ప్రార్థ్యతే కిమ్?** 11-253

కోపము దయ యెఱుఁగదు కూటమి సిగ్గెఱఁగదు
**కోపే సతి దయా నాస్తి సంగే నాస్తి త్రపా నను** 19-459

కోపము మానితేను కోటి జపాలు సేయుట
**త్యక్తే కోపే జనః కోటిజపానాం విందతే ఫలమ్** 2-241

కోపము మానినఁగాని కూడదు శాంతి
**త్యక్తే తు కోపే శాంతిః స్యాత్** 15-326

కోపము విడిచితేనె పాపము దానే పోవు
**కోపే తు సంపరిత్యక్తే స్వయం పాపం ప్రణశ్యతి** 4-196

కోపగించుకున్నదే కోరి శాంతానకు వచ్చు
**కుపితా భవతి శాంతా తు స్వయమేవ పునః ఖలు** 17-134

కోపము విడిచినట్టి గుణమొక్కటి సుఖము
**ఏక ఏవ సుఖం లోకే కోపదూరో గుణః ఖలు** 2-159

కోపమధికము సేయుఁగోరికలు
**వర్ధయంతే తు కోపం వాంఛాం పుంసాం మహీతలే** 1-146

కోపమే కూడు గుడిచిన యీ బుద్ధి
కోపమే విడువుడుంటే గుణమేల మాను
**కోపాహారా నృణం బుద్ధిః కోపం త్యజతి వా కథమ్?** 4-18



కోపానలములోన కోరికలు వేల్చితేనే
యేపున యజ్ఞాలు సేసి యేచినంతఫలము
**కోపానలే తు వాంఛాసు దగ్ధాస్విష్టిఫలం భవేత్** 1-430

కోరకుండగా గూడిన యర్థము
ఆరయఁగైకొనుటది సుఖము
**అప్రార్థితస్య చార్థస్య గ్రహణం తు సుఖంకరమ్** 3-545

కోరి దవ్వులఁజూచితే కొండలెల్ల నున్ననే
**దూరస్థాః పర్వతాః స్నిగ్ధాః** 26-87

కోరి దవ్వుల నుండఁగఁగొండలు నున్ననగాని
చేరితేను చెట్లునుఁజేమలింతేరా
**దూరే తు పర్వతాః స్నిగ్ధాః సమీపే పాదపాదయః** 18-379

కోరినవి రాకుండితే కోపము వుట్టు
**అలబ్ధే వాంఛితార్థే తు కోపో భవతి మానసే** 15-271

కోరి పక్షుల కొరులు గూండ్లు వెట్ట నేరిపిరా?
**పక్షిణః శిక్షితాః కైర్వా కులాయాన్ నిర్మితుం భువి?** 2-333

కోరి పొత్తునఁగుడిచి కులమడుగ నేల?
**సహ భుక్త్వా తు బంధేన కులప్రశ్నో నిరర్థకః** 16-470

గంపెడుముకఁదినఁగా నొక్క వరిగింజ
తెంపునఁగలసితే తెలియనెట్టు వచ్చు
**తుషాయాం భక్ష్యమాణాయాం కణికా జ్ఞాయతే కథమ్?** 2-494

గక్కనఁబంపు సేతురు కలిమి గలన్నాళ్లు
కక్కసానఁబేద యైతే కైకొన రెవ్వరును
**సంపత్సు చాజ్ఞాం పరిపాలయంతి**
**తథా న చైవాథ దరిద్రతాయామ్** **15-306**

గట్టియైన మౌనికి కలహమే లేదు
**మౌనినః కలహో నాస్తి** **2-307**

గరిమ నన్న మొక్కటే కడుపు తనివి వేరు
**భుక్తమన్నం సమం కింతు కుక్షితృప్తిర్న చైకధా.** **2-247**

గడ్డపార మింగితే నాఁకలి దీరీనా?
**ఖనిత్రే తు నిగీర్ణే కిం బుభుక్షా ప్రతిశామ్యతి?** **1-177**

గద్దించి పారెడు తురగమువంటి మనసు
వద్దని మరలించినవాఁడే యోగి
**యో నియచ్ఛతి యోగీ స ధావదశ్వసమం మనః** **1-167**

గరిమ నిజముతోఁడఁగల మాటలే సుఖము
**వాచస్తు సూనృతా ఏవ మనుష్యాణాం శుభప్రదాః** **2-159**

గారవాన ధనములు గడియించే దెల్లాను
ఆరయ నాదని వీఁగే యందుకింతేఁగా
**ధనానామార్జనం గర్వేణాఖ్యాతుం స్వీయమిత్యథ** **2-69**

గాలి ముడియఁగట్టితే గట్టివడీనా!
**మూతే తు బద్ధే వాయౌ కిం ఘనీభవతి భూతలే?** **12-388**



గుగ్గిళ్లు వెలవెట్టికొనిన గుఱ్ఱములెల్ల
దగ్గరి యగడుతలు దాఁటఁబోయీనా
**క్రీతా హయాస్తు ధానాభిః పరిఖాః కిం తరంతి తే?** **10-33**

గాజు గాజే మాణికెము వేరె
**కాచః కాచో న మాణిక్యం భవేత్స భువి కర్హిచిత్** **16-425**

గాజు దెచ్చి చందపుమాణికముతో సరి సేయరాకురా
**మాణిక్యేన సమం కాచం కర్తుం యత్నో న యుజ్యతే** **11-214**

గాజు మాణికమయ్యీనా?
**కాచో భవతి కిం రత్నమ్?** **17-423**

గుట్టుతో నుండుటే మేలు గుణవంతురాలికి
**గాంభీర్యేణ స్థితిర్యుక్తా గుణవత్యాః స్త్రియః ఖలు** **24-253**

గుత్తపుటాకలి గుగ్గిళ్ల దేరునా?
**అపేతి వా బుభుక్షా కిమభ్యూషైరమితా భువి?** **9-113**

గురుకృప గలిగియుఁగొరతున్నదా?
**సత్యాం గురుకృపాయాం తు న్యూనతా నైవ కస్య చిత్** **3-401**

గురువు గలవానికిఁగొఱంత యేమియు లేదు
**మహ్యం గురుమతః పుంసో న కాచిన్న్యూనతా ఖలు** **2-254**

గొరబై మొదలుండఁగఁగొనలకు నీరేల?
**మూలే సతి తరోశ్చైవ కిమంతే వారిసేచనమ్?** **2-406**

గొల్లనికి శెంచెతకు కూటము సెల్లునా?
**గోపస్య చ కిరాత్యాశ్చ సంబంధో యుజ్యతే కథమ్? 8–582**

గోడ గడుగ నడుసే గురిసే
**కుడ్యే ప్రక్షాళితే సర్వం పంకమేవ వినిస్సరేత్ 3–196**

గోడ గడఁగఁబోతే గొనదాకా రొంపే
**కుడ్యే ప్రక్షాళితే సర్వం పంకమేవ హి కేవలమ్ 3–568**

గోరఁబొయే దానికి గొడ్డలేలమ్మా?
**నఖచ్ఛేద్యే కుఠారస్య ప్రయోగో వ్యర్థ ఏవ సః 9–140**

గోవుమీఁద విసరీఁగుక్క మీఁద విసరీని
పావనపు గాలికిని పాపమంటీనా?
**శ్వగవోః ప్రసరన్ పూతో వాయుః కిం పాపవాన్ భవేత్? 2–129**

ఘనమైన గృహములు గట్టుకొనుటెల్లాను
తనువు మోసేటి యంతటికే కా
**మహాహర్మ్యాదికం తావద్యావద్దేహస్య ధారణమ్ 4–344**

ఘనవిద్య గలిగినను కప్పుఁబైపై మదము
**విద్యావంతం జనం చాపి మద ఆవృణుతే భృశమ్ 3–322**

ఘనయాచకునకు కనకమే బ్రహ్మము
**స్వర్ణమేవ పరబ్రహ్మ యాచకస్య తు భూతలే 1–457**

ఘనుడగు శేషుడు విషధరుఁడైతే కడుఁబాండిత్యము దరగీనా
**శేషో విషధరః స్యాద్వా పాండిత్యం కిన్ను హీయతే? 15–258**



చంక గుదియయు శరణార్తియు నేల?
**కక్షే తు లగుడో ధ్రియతే శరణార్థీతి కథ్యతే 20–155**

చంచలమతులకుఁదెలియునె సాత్త్వికధర్మములు?
**కిం చంచలా విజానంతి సాత్త్వికాన్ ధర్మసంచయాన్ 10–15**

చంచలచిత్తునకు నిశ్చయమే లేదు
**నహి చంచలచిత్తస్య బుద్ధిర్నిశ్చయాత్మికా 18–121**

చంచలచిత్తునకు విజ్ఞానమేది?
**చలచిత్తస్య విజ్ఞానం దృశ్యతే నహి భూతలే 25–205**

చంచలమతులకుఁదెలియునె సాత్త్వికధర్మములు
**చలచిత్తా న జానంతి సాత్త్వికం ధర్మసంచయమ్ 10–15**

చంచలము మానితేను సంసారమే సుఖము
**చాంచల్యే సంపరిత్యక్తే సంసారస్తు సుఖావహః 3–414**

చంచలము మానవలె సతతము దేహికి
**చాంచల్యం వర్జయేద్దేహీ 3–158**

చక్కెర యేల తీపు మానును?
**మాధుర్యహీనా కిము శర్కరా స్యాత్? 10–118**

చదివియు ఫలమేది శాంతము గలుగుదాఁకా?
**విద్యయా కిమశాంతస్య? 1–437**

చదివియు ఫలమేది శాంతము గలుగుదాకా
**శాంతిం చేన్న భజేత్ కిం ను ఫలం వా విద్యయా పునః? 1–430**

చన్నుఁబాలవాని కాచారమేది?
**కళాచారః స్తనంధయస్య** 25–205

చన్నీళ్లకు వేన్నీళ్లు తోడు
**ఉష్ణవారి సహాయం తు భవేద్వై శీతవారిణః** 14–86

చమురు తీసిన దివ్వె సంసారము
**దీపోఽపనీతతైలః స్యాత్సంసారస్తు నృణాం భువి** 1–199

చలమును బాపము చవి యైనటువలె
సలలితపుణ్యము చవి గాదు
**యథా పాపే చ కౌటిల్యే పుణ్యే న తథా రుచిః (మతిః)** 3–213

చలువయు వేడియును సరి నొక్కచో నుండునా?
**శీతత్వముష్ణతా చైవ నైకత్ర భవతః ఖలు** 26–352

చలువకు వేఁడికి సంగతయ్యీనా
**ఉష్ణతాశీతతే చైవ నైకత్ర భవతః ఖలు** 21–85

చలువయు వేడియును సరి నొక్కచో నుండునా?
**శైత్యస్య చోష్ణతాయాశ్చ స్థితిర్నైకత్ర వర్తతే** 21–352

చలువలోపలి వేఁడి సంసారము
**సంసారస్తూష్ణతా శైత్యే** 1–199

చలమును బాపము చవి యైనటువలె
సలిలితపుణ్యము చవి గాదు
**యథా పాపం చ మాత్సర్యం రుచ్యం పుణ్యం తథా తు న** 3–213



చాపలమడఁచక నిశ్చలబుద్ధి గలుగదు
**చాపలం చేదనియతం నహి బుద్ధిః సునిశ్చలా** 15–325

చాలా ధనము గలిగి సంతలఁదిరియనేల?
**పర్యాప్తేఽపి ధనే గేహే యాచ్యతే పునరాపణే** 3–413

చింత లేని యంబలొక్క చేరెఁడే చాలు
**నిశ్చింతం కాంజికం ప్రాప్తం హస్తమాత్రం వరం ఖలు** 1–114

చింతలే దుఃఖములు నిశ్చింతములే సుఖములు
**చింతా ఏవ తు దుఃఖాని నిశ్చింతాః సుఖసంచయాః** 4–377

చిక్కి తలకిందు వేలే జిబ్బిడాయి సిద్ధుఁడా
**అధశ్శిరస్కతామాత్రాత్సిద్ధా కిం తైలపాయికా?** 15–56

చిక్కి విత్తొకటి వెట్ట చెట్టొకటి మొలచునా?
**ఉప్తే తు బీజ ఏకస్మిన్నంకురోఽన్యః కిముద్భవేత్?** 15–154

చిక్కుపడ్డ మనసులో చింత యెవ్వఁడెఱుఁగును?
**చింతాః కో వా విజానాతి మనస్యాకులితే పరమ్** 13–400

చిక్కు లేక భీతి వాసినమీఁది సంతోషము
నిక్కపురోగము మానిన సౌఖ్యము
**అతీతభీతేః పురుషస్య మోద–**
**స్త్వతీతరోగస్య సుఖం విభావ్యతే** 15–440

చిగురువంటిది మేను శిలవంటిది మనస్సు
**తనుస్తు పల్లవైస్తుల్యా శిలయా సదృశం మనః** 7–257

చిత్తములోపలి చింతల చీఁకటి
యెత్తిన దీపాల నెడసీనా?
**చింతాతమాంసి చిత్తేషు దీపాః కిం దూరయంతి వా?** **9-113**

చిత్తములోపలి సిగ్గు చెప్పరాదు
**చిత్తే హ్రియం వక్తు మశక్యమేవ** **18-97**

చిత్తరువు మాఁకులకుఁజిగురులు గలుగునా?
**భవంతి కిం చిత్రవృక్షే పల్లవాస్తు కదాఽపి వా?**
**(చిత్రార్పితేషు వృక్షేషు పల్లవాస్తు భవంతి కిమ్?)** **24-36**

చుట్టపువిరోధంబు సూనాస్త్రు చెలిమి
**మదనేన తు మైత్రీహ జ్ఞాతివైరం న సంశయః** **1-104**

చుట్టరికము సేయుచు సూదు పట్టఁగరాదు
**బంధుతాయాం వర్తమానః శత్రుతాం నైవ నిర్వహేత్** **23-231**

చుట్టరిక మమరితే సూళ్లు వెదకరాదు
**బాంధవే సుదృఢే చైవ నైవ దోషాన్ గవేషయేత్** **29-156,335**

చెంగట సూర్యుఁడున్నచో చీకట్లేల యుండు?
**సూర్యే సతి తమః కథమ్?** **15-109**

చెంత నిండు చెరువుండ చెలమ లేలా?
**సతి పార్శ్వే తడాగే తు పూర్ణే కిం వా ను పల్వలైః?** **1-466**

చెట్టుమీఁది విరులైనా చేతులఁగోయక రావు
**వృక్షస్థాన్యపి పుష్పాణ్యలభ్యాన్యపచయాద్వినా** **7-8**



చెప్పరాని మాటలు చెవి యొగ్గి వినరాదు
**అవాచ్యాని వచాంస్యేవ శ్రోతవ్యాని కదాపి న** **28-105**

చెప్పరాని మాటలు చెవియొగ్గి విననేల?
**అవాచ్యవాచాం శ్రవణేన కిం వా?** **28-325, 12-391**

చెప్పఁబాయును సేసిన పాపము
**పాపముక్తం తు శామ్యతి** **15-2**

చెప్పితే నెవ్వరికైనా సేసిన దోషము వాసు
**ఉక్తో దోషః ప్రశామ్యతి** **16-2**

చెప్పితేఁబాసు నందురు చేసిన దోసములెల్లా
**ఉక్తా దోషాస్తు స్వకృతా అపగచ్ఛంత్యశేషతః** **2-312**

చెరువు ముయ్య మూకు దడిగేటి మూఢులు గలరా?
**తడాగస్య పిధానార్థం భ్రాష్టం మూఢా విచిన్వతే?** **11-181**

చెలఁగి పెనుగాలికి చింపుచేట లడ్డమా?
**కిం నిరుంధంతి జీర్ణాని శూర్పాణి తు ప్రభంజనమ్?** **15-10**

చేకొని రవి యెదుటఁ జీకటున్నదా?
**రవేః పురస్తమః కుత్ర?** **3-401**

చేతు లొక్కరియందు చిత్త మొకరియందు
**ఏకస్య పురతో హస్తావన్యస్మింశ్చిత్తమేవ హి** **15-130**

చే వదలితే పెంచిన చిలుకైనా మేడలెక్కు
రాఁబిలిచి గూటఁబెట్టితే రామా యనును
**స్వయం పుష్టః శుకో వాఽపి త్యక్తో హర్మ్యం ప్రయాతి హి**
**స ఏవ పంజరస్థః సన్ రామ రామేతి గాయతి** **2-341**

చేసినట్టి తప్పు గాచినదే దొరతనము
**అపరాధే కృతా రక్షా యా సైవ ప్రభుతాఖలు** **20–542**

జగడించరాదు గాక సతులకు సారె సారె
**కలహస్తు న కర్తవ్యః సతీనాం తు ముహుర్ముహుః** **13–120**

జగతిఁగట్టని కట్టు సంసారము
**అబద్ధో భువి సంసారో బంధః ఖలు విలక్షణః** **3–551**

జడధిలోపలి యీఁత సంసారము
**సంసారః ప్లవనం నూనం పారావారే సుదుస్తరే** **1–199**

జడిసి ఆయుష్యము చాలు నన్నవారు లేరు
**సంతృప్తా ఆయుషా భీత్యా నైవ లోకేషు సంతి హి** **3–343**

జడిసి యెండ దాఁకిన సమయమందలి నీడ
అడవిలోపల సహాయమైన తోడు
**ఆతపే సతి ఛాయాయా వనే సా సహకృతిః ఖలు** **–**

జననంబులు మరణంబులు జమునుదయాస్తమయంబులు
**జననం మరణం చాపి యమస్యాస్తోదయౌ ఖలు** **4–443**

జననములు మరణములు జంతువుల యిచ్ఛలా?
**జననం మరణం చాథ ప్రాణినామిష్టపూర్వకే?** **15–217**

జమునోరిలో బ్రదుకు సంసారము
**సంసారో జీవనం నూనం యమస్య భయదే ముఖే** **1–199**



జాతి నాలిక వొకటే చవులు కోటానుగోటి
**ఏకైవ జిహ్వా రుచయస్తు భిన్నాః** **2–461**

తండ్రి గల పుత్రుని కంగద లేదు
**నైవ దుఃఖం పితృమతః పుత్రస్య జగతీతలే** **2–254**

తగినట్టే మెలఁగితే దైవమైనాఁగరఁగును
**అనుకూలప్రవృత్తౌ తు దయార్ద్రమపి దైవతమ్** **13–488**

తగిన యమృతమేది తలఁపఁగ విషమేది
తెగి నిరాహారియైన ధీరునికి
**నిరాహారస్య ధీరస్య సమేఽమృతవిషే ఖలు** **2–19**

తగిలి నేయి దాగినను దప్పి దేరీనా
**పీతే ఘృతే పిపాసా న దూరీభవతి, వర్ధతే** **17–346**

తగిలి యాకసమిట్టే తాసునఁదూఁచవచ్చునా?
**నభః కిం శక్యతే మాతుం తులయా భువి కేనచిత్** **7–451**

తగిలి సంపదలచేఁదనిసినవారు లేరు
అగపడి దైవమానుషాలందు
**తృప్తో జనో న సంపద్భిర్దేవేషు మనుజేషు చ** **3–343**

తగు రూపునకు మంచితనము తొడవు
**రూపస్య భూషా సౌజన్యమ్** **7–425**

తచ్చి విషము మింగితే తల కెక్కకుండునా
**నిగీర్ణం తు విషం శీర్షే గచ్ఛత్యేవ న సంశయః** **–**

తచ్చితేను పెరుగులో తానే వెన్న వొడమదా?
**మథ్యమనాత్ స్వయం దధ్నః నవనీతం ప్రజాయతే** 29-426

తడిపాత మెడగోఁత తలఁపు విషయాసక్తి
**విషయాసక్తిస్తు కంఠస్య త్వార్ద్రవస్త్రేణ కర్తనమ్** 1-104

తన కర్మమే తన్నుఁజేయఁగ దైవము దూరఁగ నేల?
**దైవం కిమర్థం నిందేత ఫలే కర్మానుసారిణి** 15-151

తనకే సంతసమైతే తన భాగ్యము వొగడు
తనకుఁజింత పుట్టితే దైవము దూరు
**సంతోషే స్తౌతి స్వం భాగ్యం దుఃఖే దైవం తు నిందతి**
**(శంసేద్భాగ్యం తు సంతోషే దైవం దుఃఖేషు నిందతే)** 3-77

తనకే సంతసమైతే తన భాగ్యము వొగడు
తనకుఁజింత పుట్టితే దైవము దూరు
**సుఖే స్తౌతి స్వభాగ్యం తు దుఃఖే దైవం తు నిందతి** 3-77

తన మలిన మద్దము తాఁదోముకొనునా
కనుగొనేటి యద్దము గలవాడు దోముఁగాక
**న దర్పణం స్వీయమపాకరోతి**
**మాలిన్యమన్యస్తు తథా కరోతు** 15-347

తన రూప మద్దములో తగఁజూడవచ్చుఁగాక
మనసు దా నద్దములో మరి చూడవచ్చునా?
**స్వం రూపం దర్పణే ద్రష్టుం శక్నుతే న మనః స్వకమ్** 4-83

తన రూపు తానే చూడవచ్చునా?
**ఆత్మా న హ్యాత్మ నో రూపం ద్రష్టుం శక్నోతి వై భువి** 24-116



తనవద్ద నున్నవారిఁదప్పులు పట్టనిదే బుద్ధి
**ఆశ్రితానాం త్వగణనం దోషాణామిహ విజ్ఞతా** 2-195

తన వేలే తన కన్నుదాఁకినను
తానెవ్వనిఁగోపించీని?
**యది స్వహస్తేన స్వనేత్రమాహతం**
**నరస్తు కుప్యేత్ కమిహాతిబాధయా?** 15-151

తనియుఁబసురమైన ధరణిఁగసవు మేసి
తనియదు నా మనసు ధనకాంక్షల
**పశుస్తు తృప్తో భవతి భక్షయిత్వా తృణాని తు**
**మనో న తృప్తం భవతి త్వాశాభిః సంపదాం ఖలు** 4-447

తనివి యెక్కడనుండు తగు సుఖమందుండు
**తృప్తిర్యత్ర సుఖం తత్ర** 4-351

తనుఁబొగడుకోరా దుత్తమురాలికి
**సతీ నైవ ప్రశంసేత్తు స్వస్యోత్కర్షం కదాఽపి వా**
**(ఆత్మప్రశంసా సాధ్వ్యా తు నైవ కార్యా కదాచన)** 24-542

తనువు వేసరినాను తలఁపు వేసరదు
ధనము గడించెడి తరితీపున
**శ్రాంతేఽపి కాయే న శ్రాంతం మనస్తు ధనసంచయే** 1-376

తనువెత్తి ఫలమేది దయ గలుగుదాకా
**దయా చేన్న భవేత్ కిం వా ధారణేన ఫలం తనోః?** 1-430

తమలో నెవ్వరికైన తమ జాతి తమ నేర్పు
తమకు నెక్కుడై తోచు తక్కువనరు
**సర్వః స్వజాతిం స్వసమర్థతాం పునః**
**సంభావయత్యేవ గురుం, న చాధరామ్ 3-551**

తరుణులెందరు అయిన తాపములు సమకూడు
**కాంతాధిక్యే తాపాధిక్యమ్ 3-322**

తఱచు మాటలాడితే తప్పులెన్నైనా దొరలు
**ముహుర్ముహుర్భాషణే తు దోషా నైకే భవంత్యుత 4-516**

తలపులు గడుగక వొడలటు తాఁగడిగిన నేమి
**శరీరస్యైవ శుద్ధ్యా కిం వినా శుద్ధ్యా తు చేతసః?**
**(మనఃశుద్ధిం వినా దేహశుద్ధ్యా కింవా ప్రయోజనమ్?) 2-55**

తలకొని వొక కొంత ధనము గనినవాఁడు
వెలలేని గర్వముతో విఱ్ఱవీఁగీని
**యత్నేన కించిద్ధనమాప్తవాన్నరో**
**గర్వేణ చాతీవ సముద్ధతో భవేత్ 1-504**

తల్లికిఁగలుగు ముద్దు దాదికున్నదా?
**మాతుర్యచ్ఛ శిశౌ ప్రేమ కిం తద్ధాత్ర్యా భవిష్యతి? 15-98**

తల్లి చంకనున్న బిడ్డ తమతోఁజన్ను తాగుతా
వొల్లఁడు తండ్రి యెత్తుకో నొగిఁబోతేను
**స్తన్యం ధయన్ శిశుర్మాతుః పితరం నైవ గచ్ఛతి 15-35**



తల్లిమీఁదఁగల భక్తి తనకే కొన్నాళ్లకు
యిల్లాలు మీఁదవలె నింత వుండదు.
**మాతరి ప్రేమ క్రమశః పత్న్యామీవ భవేన్నహి 2-92, 15-148**

తాడుపై తపసు తమ ధనము ప్రాణులకు
**ప్రాణినాం స్వం ధనం రజ్జోరుపర్యథ తపః ఖలు 1-104**

తామసులకెల్లాను ధనమే దైవము
దరిద్రుడైనవానికి దాత దైవము
**దాతా దైవం దరిద్రస్య ద్రవిణం తామసస్య తు 1-498**

త్రికరణశుద్ధిగఁజేసిన పనులకు
దేవుఁడు మెచ్చును లోకము మెచ్చును
**త్రికరణశుద్ధ్యా విహితం కార్యం**
**దేవః శంసతి లోకః శంసతి 2-236**

తిట్టు లేని బ్రదుకొక్క దినమైన నదె చాలు
**నిందాహీనం జీవనం తు దినమేకమలం ఖలు**
**జీవనం దూషణైర్హీనం వరమేకదినం భువి 1-114**

తిట్టేటి మాటలును దీవించే మాటలును
అట్టే సరేన తలఁచినాతఁడే సుఖి
**ఆశీర్నిందావచస్త్వేవ భావయన్ స సుఖీ సమమ్ 1-484**

తినఁదిన వేములు దీపులె కావా?
**బాభక్షితం నింబపత్రం మధురం భవతి క్రమాత్ 22-45**

తినక చేదనుఁ దీపు తెలియనే రాదు
**అనాస్వాదే కటోర్నైవ మాధుర్యం జ్ఞాయతే పునః 1-11**

తీఁగెకు కాయ కదు వేగై వుండునా?
**కిం వా లతాయా భారః స్యాచ్ఛలాటుః స్వస్య తూద్భవః 21-114**

తీదీపులఁబడని దినమే సుఖము
**బాధావిహీనం సుఖదం దినం తు 2-159**

తీపుల నింద్రుని నారాధించితే స్వర్గమే కాని
యే ప్రొద్దుఁజెడని భోగము నియ్యలేఁడు
**ఇంద్ర ఆరాధితః స్వర్గం దత్తే నిత్యం సుఖం నహి 15-292**

తీఁపులుండఁగాఁజేఁదు తిననేఁటికయ్యా?
**మధురే వస్తుని ప్రీతే కిమర్థం కట్వపేక్ష్యతే? 23-197**

తీవెలకుఁజుట్టి చుట్టి దిక్కులకుఁబాక నేరిపిరా?
**శిక్షితాః కేన వా దిక్షు లతా విస్తరణే బహు? 2-333**

తెలిసితే మోక్షము తెలియకున్న బంధము
**సతి జ్ఞానే తు మోక్షః స్యాదజ్ఞానే బంధ ఏవ చ 2-19**

తెలిసి సూర్యునిఁజూడ దీపాలు వలెనా?
**కిం దీపా అపేక్ష్యంతే సూర్యం ద్రష్టుం నభోంఽగణే 2-68**

తెల్లని వెల్లాఁబాలైతే యే గతి భూమిలో నేమేమి గాదు
**శ్వేతం సర్వం తు దుగ్ధం చేత్ సర్వం సర్వం భవేత్ ఖలు 24-21**



తేనె తీపు తేనియకు తెలివి యౌనా?
**మధు జానాతి కిం వా స్వం మాధుర్యం లోకవిశ్రుతమ్ 24-116**

తేనె పేరు నోరనంటేఁ దీపు పుట్టీనా?
**మధ్విత్యుచ్చారితే కిం వా ముఖం మధురతాం వ్రజేత్? 20-75**

తోడఁబుట్టిన మమత తొడఁగి కొన్నాళ్లకు
వాడికపుత్రులమీఁదవలె నుండదు.
**భ్రాతృషు ప్రేమ క్రమశః పుత్రేష్వివ భవేన్నహి 2-92, 15-148**

దండుగ కోపనివాఁడు తప్పులు సేయఁగ నేల?
**దండం తు యో న సహతే కిమర్థమపరాధ్యతి? 10-20**

దక్కునా పేదకును తరముగాని ధనంబు?
**ప్రాప్యతే వా దరిద్రేణ ధనం త్వమితమేవ చ 1-242**

దప్పికి నీరే కాక తగ నీ నెయ్యేలరా?
**పిపాసాయాం జలం యుక్తం కిం ఘృతేన ప్రయోజనమ్? 20-515**

దయ గలవానికి దప్పు లెంచఁజోటు లేదు
**దయావతి జనే నైవ దోషాః స్యుర్జగతీతలే 25-250**

దరిద్రుఁడయినవాని తగు రాజుగాఁజేసితే
మురిసి వేడుకే కాని ముందట యెఱుఁగడు
**దరిద్రో యది రాజా స్యాత్ తుష్యత్యేవ న కార్యభాక్ 15-283**

దాచినవాఁడే యెఱుఁగు ధనము గుఱుతు
**నిక్షేప్తైవ విజానాతి నిక్షేపస్య తు చిహ్నితమ్ 20-475**

దాయగాఁడైనవానికి దాక్షిణ్యమేమున్నది?
**క్వ దాక్షిణ్యం రిపోః పునః?** **26-597**

దిక్కులేని వారికెల్లా దేవుఁడే దిక్కు
**రక్షితా యస్య నాస్త్యస్య రక్షితా దేవ ఏవ హి**
**నిర్బలస్య బలం దైవమ్** **3-291**

దివ్వెను దివ్వె ముట్టించితే దీపములే నిండును
**దీపేన దీపే దీప్తే తు దీపా ఏవ ను సర్వతః** **16-224**

దీనత విడిచితేను దినములెల్లా సుఖము
**దైన్యే తు సంపరిత్యక్తే సర్వం సుఖకరం దినమ్** **3-414**

దేవుఁడు గలఁడని మదిలోఁదెలియుటే జన్మఫలము
**అస్తీతి భగవాన్ మనసి జ్ఞానమేవ జనేః ఫలమ్** **12-209**

దేవుడు వరమిచ్చితే తేరకాఁడు పూజరి
**దైవానుగ్రహే సత్యప్యర్చకా నానుగృహ్ణతే** **11-30**

దేవుడు సూర్యుడు రాక తెల్లవారునా రేయి?
**నిశా భవేత్ప్రభాతం వా సూర్యదేవోదయం వినా?** **2-130**

దైవకృతమెవ్వరికిఁదప్పింపరాదు
**దురత్యయం దైవకృతం నరాణామ్** **5-134**

దైవము కృప గలిగితే తన కర్మలడ్డమా?
**అనుకూలే తు దైవే కిం స్వీయకర్మాణి బంధనమ్** **3-423**



దైవము చేసిన సేఁత తప్పించరాదు
కావలసిన పనులు కాకమానవు
**న నివర్త్యం దైవకృతం భవంతి భావ్యాని త్వవశ్యమేవ** **15-380**

దైవము నమ్మఁగవలె తనువెత్తితే
**శరీరీ విశ్వసేద్దైవమ్**
**(శరీరధారీ సర్వోఽపి విశ్వసేద్దైవమాత్మని)** **3-158**

దొడ్డవాడైన వానికి దోసము లేదు
**న దోషో మహతాం కృత్యే**
**న దుష్టం మహతాం కృత్యమ్** **4-89**

దొరతనపువానికిఁదొట్టివుండు గర్వమెల్ల
**అధికారీ మహాగర్వీ** **13-508**

దొరవైతే సేసినట్టి దోసములు వాసునా?
**కృతా దోషాః ప్రభుమపి కిం త్యజంతి కదాఽపి వా?** **21-367**

దోసిట వెన్నెలవట్టి తొడికి చూపవచ్చునా?
**చంద్రికామంజలౌ బద్ధ్వా దర్శయేత్కిం కదాచన?** **7-451**

ధనధాన్యములు చూచి తగిన జీవులు వాని
వెనువెంట దిరుగక మానరు
**ధనధాన్యాని దృష్ట్వా తు జీవాస్తాని త్యజంతి న** **10-44**

ధన మెంత గలిగె నది దట్టమౌ లోభంబు
**యథా ధనం వర్ధతే చ తథా లోభోఽపి వర్ధతే**
**(ధనవృద్ధౌ తు వర్ధేత లోభశ్చాపి సముత్కటః)** **3-322**

ధనికుఁడై ఫలమేది ధర్మము సేయుదాఁకా
**ధర్మం చేన్న చరేత్ కిం వా ఫలం ధనితయా పునః?** **1-430**

ధరఁగడపట నే జంతువుకైనా తన జన్మమే సుఖమై తోచు
**సర్వోఽపి మనుతే స్వీయం జన్మైవ సుఖవత్ ఖలు** **3-372**

ధరఁగడపట నే జంతువుకైనా తన జన్మమే సుఖమై తోచు
**సర్వోఽపి జంతుర్మనుతే స్వకీయం**
**జన్మైవ మహ్యం సుఖకారి భూయః** **3-372**

ధరమీఁదఁగల ప్రాణితతుల నొప్పించక
అరయఁగ సముఁడగు టది యెఱుక
**అకుర్వన్ ప్రాణినో బాధాం జ్ఞానీ స సమభావనః** **1-378**

ధరలో దుర్వాసుడు గోపియైన
తపమునకు భంగమనఁదగునా!
**కోపీ భవేద్వా దుర్వాసాస్తపసా కిం హీయతే నను?** **15-258**

ధరలోనఁబెట్టుఁజెట్టు తా నీరు వోసుకొనునా
బొరిఁబెంచేవాఁడు నీరువోసి పెంచుఁగాక
**న పాదపః సించతి స్వం జలేన**
**సించేత్పునస్తస్య తు పోషకః ఖలు** **15-347**

ధరలో యాచకునకు ధర్మాధర్మము లేదు
**ధర్మాధర్మౌ న పశ్యేత్తు యాచకో భువి కర్హిచిత్** **3-121**

ధర్మానుగుణము దైవము
కర్మానుగుణము కాలము
**ధర్మానుసారి దైవం చ కాలః కర్మానువర్తతే** **3-109**



నగవుకు వేళ లేదు ననలకుఁగంపు లేదు
**హాసస్య సమయో నాస్తి న గంధః కుట్మలస్య చ** **27-354**

నగవు రప్పించినదే నయమైన సరసము
**సారస్యం హాసజనకం సార్థకం నయసమ్మతమ్** **17-227**

నదుల యిసుకలెల్ల నదులే యెఱుఁగు
**నద్య ఏవ విజానంతి నదీనాం సికతా నను** **4-121**

నమ్మినట్టివారిని సగుఁబాటు సేతురా?
**జనాన్ విశ్వాసపూర్ణాంస్తు నావమన్యేత బుద్ధిమాన్** **18-412**

నరహరిఁబూజించినయట్టి కరములు
నరుల సేవసేయ నరుహములా
**నరహరిపూజనతత్పరహస్తాః**
**నైవార్హా నరసేవనకర్మణి** **2-313**

నరహరికీర్తన నానిన జిహ్వ
బరుల నుతింపఁగనోపదు జిహ్వ
**హరికీర్తనరతా జిహ్వా నాన్యం స్తోతుం సమీహతే** **2-144**

నరహరి కీర్తన నానిన జిహ్వ
నొరుల నుతింపఁగ నోపదు జిహ్వ
**నరహరికీర్తనతత్పరజిహ్వా**
**సహతే నైవ పరేషాం భజనమ్**
**(శ్రీహరేః కీర్తనే రక్తా స్తౌతి జిహ్వా కథం పరమ్?)** **2-144**

నవ్వినవారి సొమ్మే నాయకుఁడు
**హసంతీనాం ధనం నేతా** **27-279**

నవ్వు సిగ్గెరఁగదు
**హాసో జానాతి న హ్రియమ్** **14-206**

నవ్వులకు గుట్టు లేదు నంటునకు వెల లేదు
**ప్రేమ్ణస్తు మూల్యం నాస్త్యేవ హాసానాం రహ ఏవ చ** **8-31**

నవ్వే మూలధనము నాతులకు
**హాసో మూలధనం స్త్రియః** **8-228**

నానఁబెట్టితే గొడ్డలి నానఁబొయ్యీనా?
**కుఠారీం స్థాపీ తేం నీరే మృదుతాం యాతి కిం భువి** **21-382**

నానారుచులు యనంతము గలిగిన
కాని పదార్థమె కడుఁదీపు
**నానారుచ్యపదార్థేషు త్వపథ్యం బహురోచతే** **4-96**

నాలుకలు బెల్లాలు యెదలోనఁగత్తులు
**జిహ్వా తు మధురా కింతు హృదయం క్రూరమేవ చ** **19-383**

నిండు నీట నుంటేఁదమ్మి నెగడకమానునా?
**పూర్ణే జలే స్థితం పద్మమవశ్యం వర్ధతే ఖలు** **22-23**

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర నదియు నొకటే
**రాజ్ఞో నిద్రా భటస్యాపి నిద్రా తుల్యే న సంశయః** **2-385**



నిందకుఁబాసిన నిర్మలుఁడగును
**నిందాదూరో నిర్మలః స్యాత్** **3-310**

నింద మాని యాస మాని నిర్మలచిత్తులయితే
వందదైన వుపవాసవ్రతము లేలా?
**ఆశాం చ నిందాం చ విసృజ్య నిర్మలో**
**వ్రతోపవాసాన్ కఠినాన్ కిమాచరేత్?** **4-423**

నిక్కి అద్దము దోమితే నీడ గానవచ్చుఁగాక
ముక్కమూకుడు దోమితే మోము గానవచ్చునా!
**దర్పణే శోధితే ఛాయా దృశ్యా నోదంచనే ఖలు** **15-167**

నిగిడి మగువ యెంత నేరుపరియైనాను
మగని కిచ్చకురాలై మనవలెను
**సమర్థా అపి రామా స్వ భర్తురిచ్ఛానుగా భవేత్**
**(యద్యపి స్త్రీ సమర్థా స్యాత్ భర్తురిష్టా చరేత్ ఖలు)** **23-88**

నిజమాడితె నిష్ఠురమై తోచురా
**సత్యవాఙ్నిష్ఠురా ఖలు** **11-284**

నిదిరించితే కాలము నిమిషమై తోఁచు
**నిద్రితేన పునః కాలో నిమేష ఇవ భావ్యతే** **2-212**

నిద్దము కామాతురునకు నిజమేలా తెలియును?
**కామాతురః కథం సత్యం విజానీయాద్ధరాతలే** **10-15**

నిద్రించువారి కాళ్లు గడుగ వశమా?
**పాదయోః క్షాళనం కింవా శక్యతే నిద్రితస్య తు?** **19-545**

నిన్నటి చీఁకటికి నేఁడు దీపమేలా?
**తమసస్తు హ్యస్తనస్య కిం దీపేనాద్య యుజ్యతే** **13-347**

నిప్పంటే నోరు వొక్కనేరదు గదే?
**అగ్నిత్యుచ్చారితే కిం వా ముఖం దహతి చోష్ణతా?** **17-46**

నిప్పుఁజెదలంటీనా?
**స్పృశత్యగ్నిం తు కిం వమ్రిః?** **20-239**

నిప్పులమీఁదటఁదెచ్చి నీళ్లెంత చల్లినాను
వొప్పుగా నంతటిలోనే వుడుకారునా?
**క్షిప్తే జలేఽపి చాంగారః శీతః కిం తత్క్షణే భవేత్?** **17-4**

నీతితో నడిచితేను నెగులే లేదు
**నీత్యా తు వర్తనే పుంసో నైవ హానిః కదాఽపి వా** **14-42**

నీ మనసు కోరినది రాకుండితే కోపము పుట్టు
**ఈప్సితం చేన్న లభ్యేత పుంసః కోపః ప్రజాయతే**
**(అభీప్సితస్య చాలాభే కోపో భవతి మానసే)** **15-272**

నీరుకొలది తమ్మిగాక నీరు తామరకొలదవునా
**జలావధి తు కమలం న జలం కమలావధి** **17-346**

నీరువట్టుకును నేయి మందగునా?
**ఘృతం తు నైవ భవతి పిపాసాయాశ్చ భేషజమ్** **19-545,20-7**

నీరులో నుండేటి కప్ప నీటిలోనే వుండునుగాని
వూరకే పరపుమీద నుండ దెంతైనాను
**జలే వసేచ్చ మండూకో న శయ్యాయాం కదాఽపి వా** **15-35**



నీటుగ నెద్దు దన్నీ నని గుఱ్ఱము
చాటు కేఁగిన యట్టి చందమాయె
**తాడితం వృషభేణైవ వాజిమాశ్రయతే నరః** **1-203**

నువ్వులలో నూనె గాక నూనెలో నువ్వులేవి?
**తిలేషు తైలం భవతి నైవ తైలే తిలా నను** **17-346**

నెమ్మి నెండమావులలో నినుపు నీరుండునటే
**మరీచికాసు కిం నీరం లభ్యతే వా కథంచన?** **24-36**

నెయ్యని పోసుకోరాదు నీళ్లని చల్లఁగరాదు
**గృహ్ణీయాద్ఘృతమిత్యేవ న క్షిపేజ్జలమిత్యపి** **8-35**

నెయ్యము గల చోటికి నేరమి రాదు
**స్నేహో యత్ర భవేత్తత్ర నాపరాధో భవేత్ఖలు** **29-57**

నెరసు లేని సుఖము నిమిషంబు లేదు
**సుఖం న దోషరహితం విద్యతే క్షణమప్యథ** **1-340**

నెలకొని పారే పాము నిలుపఁగవచ్చుఁగాక
వలపెంతైనా నిలుపఁగవచ్చు నటవె
**సర్పంతం పన్నగం రుంధేత్ కిం రుంధేత్ ప్రేమ మానసమ్** **16-425**

నేరనని దైన్యంబదేటికి నేర్తునని గర్వంబదేటికి
**అజ్ఞత్వే న చ దీనః స్యాత్ ప్రాజ్ఞత్వే గర్వితశ్చ న** **15-275**

నేరనని దైన్యంబదేటికి నేర్తునని గర్వంబదేటికి?
**అజ్ఞానేన చ కిం దైన్యం? కో దర్పో జ్ఞానవత్తయా?** **15-275**

నేరమి సేసినవాఁడు నెమ్మి యింటికి వచ్చితే
మారుకొన కన్నియును మఱవవలె
**అపరాధిని గేహమాగతే సర్వం నను విస్మరేత్పునః** **15-288**

నేరిచినవారికి నేరమేడదే?
**భవేద్విజ్ఞస్య దోషో వా?** **18-364**

నేరిచి బతికితేను నే లెల్లా నిధానము
**మహీ సర్వైవ నిక్షేపో యది సాధుస్తు జీవతి** **14-42**

నేరిచెవ్వఁడు బ్రదికె నేరక యెవ్వఁడు చెడె
**ప్రాజ్ఞః కో వాఽభవత్ స్వస్థ స్త్వజ్ఞః కో దుఃస్థ ఏవ వా** **10-24**

నేరుపు గల మగువ నెరసులకుఁ జొరదు
**నైపుణ్యశాలినీ రామా లగ్నా దోషేషు కర్హిచిత్** **9-107**

నేరుపు గలిగితేను నేస్తము లొనఁగూడు
**నిపుణతా యదృస్తి స్నేహో భవేత్** **18-99**

నొసలి వ్రాసిన వ్రాలు నుసిగితే మానీనా?
**లలాటలిఖతాం రేఖాం నిరస్తుం తు న శక్యతే** **3-7**

పంకములోఁబుట్టదా పరిమళపుఁదామెర
**సుగంధి కమలం మలినే పంకే సంజాయతే ఖలు** **15-286**

పంచ చేరి వున్నవాఁడు పనికి రాకుండినాను
వంచనతో వాని విడువఁగఁదగదు
**అసమర్థోఽప్యాశ్రితస్తు న త్యాజ్యో వంచితః ఖలు** **15-370**



పంచేంద్రియములు ముదియక పై ముదిసిననేమి
**ఇంద్రియాణి న వృద్ధాని కిం వా వృద్ధతయా తనోః?** **2-55**

పంచేంద్రియములు ముదియక పై ముదిసిన నేమి
**యదృశాంతానీంద్రియాణి వార్ధకేంగస్య కిన్ను వా?** **2-55**

పంచేంద్రియాలఁబుట్టి పరఁగిన యీ మేను
పంచేంద్రియాలమీఁది భ్రమ మానీనా
**పంచేంద్రియైర్జాతమిహాథ వృద్ధం**
**భ్రమం త్యజేన్నైవ శరీరమేషు** **2-389**

పంచేంద్రియాలఁబుట్టి పరఁగిన యీ మేను
పంచేంద్రియాలమీఁది భ్రమ మానీనా
**పంచేంద్రియైర్జాతమిహాథ వృద్ధం**
**భ్రమం త్యజేన్నైవ శరీరమేషు** **2-389**

పంచేంద్రియములెల్ల బలవంతములై వుండగా
యించుకనా వైరాగ్య మేడకెక్కీని?
**ఇంద్రియేషు బలీయేషు వైరాగ్యం తు కథం భవేత్** **10-33**

పండిన పండు కాయ సేయనోపము
**పక్వం ఫలం కిం క్రియతే శలాటుః?**
**(పక్వం ఫలం నైవ భవేచ్ఛలాటుః)** **15-424**

పండిన భూమికిఁగరవు లేదు
**సస్యపూర్ణా ధరిత్రీ చేత్ క్షామం నాస్త్యేవ కుత్రచిత్** **2-254**

పందివలె తనుఁదానె బ్రదుకేటి సుఖము?
**కిం జన్మ సూకరస్యేవ స్వోదరస్యైవ పోషకమ్?** **1-135**

పక్కవాయకుండేటి ప్రాణేశుఁడు గలిగితే
యెక్కువైన సతి సౌఖ్య మేమి చేప్పేదే
**సతతం భర్తృసాన్నిధ్యే సత్యాః సౌఖ్యం మహత్ ఖలు** **7-147**

పగవాఁడైనవాఁడు బంటనని మొక్కితే
సొగిసి లోఁగొని కృపఁజూడవలెను
**దాస్యం ప్రపన్నో యది శత్రురేవ**
**శ్రయేత తస్మిన్ కరుణా విధేయా** **15-287**

పగవాఁడైనవాఁడు బంటునని మొక్కితే
సొగిసి లోఁగీని కృపఁజూడవలెను
**దాసోఽహమితి నతే శత్రౌ దయాం కుర్వీత సర్వదా** **15-288**

పచ్చగరికె కాలము ప్రపంచములో బ్రదుకు
**హరితస్య తృణస్య జీవకాలా-**
**న్నను పుంసామిహ నాధికః ఖలు** **4-24**

పట్టవచ్చు నల పారేటి పామును
పట్టరాదు నా పాయము
**ధావన్ సర్పః సుగ్రహస్తు**
**దుర్గ్రహం ఖలు యౌవనమ్** **3-325**

పట్టి చంపేవేళను పట్టముగట్టే వేళ
అట్టు నిట్టు చలింపని యాతఁడే సుఖి
**వధే పట్టాభిషేకే చ స్థిరచిత్తః సుఖీ ఖలు** **1-484**



పట్టె కొలనిలో హంస పరఁగఁజూపట్టినట్టు
యెట్టి పక్షులుండినాను యెన్నిక కెక్కీనా?
**యథైవ హంసః సరసి ప్రకాశతే**
**తథేతరే నైవ విభాంతి పక్షిణః** **14-500**

పడఁతికి నెంచి చూడ పాయమే సింగారము
**వయస్తు భూషణం నార్యాః** **24-311**

పడిపోయిన యర్థము పక్కన గనినపుడు
అడరిన సంతస మింతంతనవచ్చునే మతికి
**గనష్టేఽర్థే తు పునర్దృష్టే సంతోషః సుమహాన్ హృది** **15-373**

పతి లేని భూమికి బలవంతుఁడే రాజు
**పతిహీనధరాయాస్తు బలవానేవ భూమిపః** **2-63**

పతులకు సతులకు భావజుఁడే సాక్షి
**పతీనాం చ సతీనాం చ సాక్షీ స్యాన్మీనకేతనః** **11-26**

పనిగొంటే చెరకునఁ బంచదార పుట్టదా?
**ఇక్షుఖండే ప్రయత్నేన జాయతే ఖలు శర్కరా!?** **29-426**

పనివి తొడిమ నూడిన పండు తీఁగెనంటదు
**లతాయాం తు లగేన్నైవ బంధాన్ముక్తం ఫలం పునః** **2-288**

పను లేమైనాఁజెల్లు బలిమి గలన్నాళ్లు
తన లా వుడిగితే తడఁబాట్లే
**శక్తౌ తు సర్వం సంపన్నం బాధా ఏవ చ నిర్బలే** **15-306**

పన్ని దైవ మియ్యనిది పరులిచ్చేరా?
**దైవేన దీయతే యన్న తత్ పరైః కిము దీయతే?** **1-389**
**దైవాదత్తం దీయతే కిం పరైస్తు?** **1-387**

పమ్మి చీకటింటనే దీపము గానవచ్చును
**ఆవృతే తమసా గేహ ఏవ దీపః ప్రదృశ్యతే** **22-22**

పమ్మి చీకటింటనే దీపము గానవచ్చును
**దీపస్తు దృశ్యతే గేహే తమసా త్వావృతే ఖలు** **22-22**

పరంగ నవ్వు నవ్వితే పనులెల్లాఁజేకూరు
**హాసేనైకేన సర్వాణి కర్మాణి సఫలాని వై** **7-362**

పరంగ నూరేండ్ల బ్రతుకునకే కా
ధర నన్నియునుఁ గూర్చి దాచుకొనేది
**శతాయుషో జీవనార్థం సర్వం సంచీయతే భువి** **3-560**

పరంగ భాగ్యవశాన బంట్లే దొర లౌదురు
అరుదుగ దొరలే బంట్లౌదురు మీఁద
**సేవకాః ప్రభవో దైవాత్ ప్రభవః సేవకాః పునః** **15-383**

పరంగ భాగ్యవశాన బంట్లే దొరకుదురు
అరుదుగ దొరలే బంట్లౌదురు మీఁద
**భవంతి దాసాః ప్రభవశ్చ భాగ్యాత్**
**పునస్తథైవ ప్రభవశ్చ దాసాః** **15-383**

పరకాంత నంటకుంటే బలుపుణ్యాలు సేయుట
**అనేకపుణ్యాచరణమస్పర్శోఽన్యకులస్త్రియః** **2-159**



పరనింద విడిచితే భావమెల్లా సుఖము
**పరనిందాపరిత్యాగే మానసం సుఖితం భవేత్** **3-413**

పరపీడ గావించి బతుకు బతుకుటకంటె
పరహితము చేయు నాపదలె మేలు
**పరపీడయా సుఖాదాపద్వరం పరహితాన్నను**
**(పరపీడయా జీవనాత్తు విపత్పరహితాత్ సుఖమ్)** **5-212**

పరపీడ సేయుకంటే పాపము మరెందు లేదు
**పరపీడాయాః పరం పాపం నాస్త్యేవ జగతీత్రయే**
**పరేషాం పీడనాదన్యత్ పాపమస్తి న కుత్రచిత్** **1-443**

పరమపాతకునకు భయ మించుకా లేదు
**పాపాత్మనో నరస్యేహ భయలేశో న దృశ్యతే** **3-121**

పరమశాంతునకుఁబాపము రాదు
**పాపం నాస్త్యతిశాంతస్య** **2-307**

పరమాత్ము డేలుకొంటే బంధములు గలుగునా?
**రక్షకే వా భగవతి బంధా నైవ భవంతి చ** **3-423**

పరమాత్ముని కరుణారసపానము సేసిన జిహ్వాయు
అరుదుగ నితరపదార్థము లన్నియు రోసెడిని
**జిహ్వా తు దేవస్య దయారసజ్ఞా**
**నైవేతరాణీచ్ఛతి వై కదాపి** **5-291**

పరుల మనసులకు నాపదలు గలుగఁగఁజేయఁ
బరితాపకరమైన బ్రదుకేలా?
**ఆపత్కరం పరేషాం కిం జీవనం తాపకారకమ్?** **1-302**

పరుసము చేతనుంటేఁబట్టినదెల్లా బంగారే
**యది హస్తే స్పర్శవేధీ స్పృష్టం సర్వం తు కాంచనమ్** 24-224

పరుసము సోకక పసిఁడౌనా?
**అయః స్వర్ణం భవతి వా వినైవ స్పర్శవేధినమ్** 3-75

పరోపకారముకంటే బహుపుణ్యము లేదు
**పరోపకారాదన్యత్తు పుణ్యం నాస్తి జగత్త్రయే** 1-443

పలుకులు మంచివైతే పగవారుఁజుట్టాలే
**మృదువాచో జనస్యేహ శత్రవో౽పి హి బాంధవాః** 14-42

పలుచవులందు నెల్ల ప్రాణమే మిక్కిలి చవి
**స్వాదుష్వపి సమేషు స్యాత్ స్వాదిష్ఠః ప్రాణ ఏవ హి** 3-351

పలు బాములఁబడు పగలిటికంటే
తెలిసి నిద్రించు రాతిరి సుఖము
**నైకదుఃఖకరాదహ్నో రాత్రిః ఖలు సుఖంకరీ** 4-455

పలు లంపటములఁబడి ఘటియించేటి బహుధన మిది యేల?
**అతిశ్రమేణార్జితభూరివిత్తం**
**నృణాం కిమర్థం నను వ్యర్థమేవ** 4-102

పలు సుఖదుఃఖములఁబాసి వుండుటే మోక్షము
**స్థితిస్తు సుఖదుఃఖేభ్యో దూరే మోక్షో న సంశయః** 2-159

పసిబిడ్డలకు నాస పాలచంటిపై నున్నట్టు
కొసరే భక్తి వలదా గోవిందునిపై
**శిశోరురోజ ఆశేవ హరౌ భక్తిర్భవేత్ ఖలు?** 15-45



పసురమై వెద లేని పాటుపడవచ్చుఁగాక
కసివో నొరులఁబొగడఁగా వచ్చునా
**పశుర్భూత్వా భరేద్బాధా న యుక్తైవ పరస్తుతిః** 1-397

పసురమై వెద లేని పాటుపడవచ్చుఁగాక
కసి వో నొరులఁబొగడఁగా వచ్చునా!
**పశుర్భూత్వా భరేద్బాధాం నయుక్తైవ పరస్తుతిః** 1-397

పాటెల్లా నొక్కచో నుండు భాగ్యమొక్కచో నుండు
**శ్రమస్త్వేకత్ర భవతి భాగ్యమన్యత్ర దృశ్యతే** 2-182

పాటెల్లా నొక్కచో నుండు భాగ్యమొక్కచో నుండు
**శ్రమో భవతి చైకత్ర భాగ్యమన్యత్ర దృశ్యతే** 2-182

పాడి చెప్పేనని వచ్చి పక్షపాత మాడరాదు
**సత్యం వక్తుం ప్రతిజ్ఞాయ భేదభావం న దర్శయేత్** 23-231

పాడితో నడచితేను భయమేటికే?
**న్యాయ్యప్రవృత్తౌ భీతిః క్వ?**
**కిం వా భయం నరాణాం తు నీతిమార్గానుయాయినామ్** 18-364

పాదుకొన్న సంసారబంధము నోరూరించితే
ఆదిగొని మత్తుఁడు గానట్టివాఁడే పుణ్యుడు
**సంసారబంధే సుఖలోలుపో భవన్**
**ప్రమత్తతాం యాతి న యః స పుణ్యః** 2-117

పానిన చదువుల పఠనలుండఁగా
మానని దుర్భాషమాటలే హితవు
**దుర్భాషణాన్యేవేష్యంతే సద్విద్యాపఠనాని న** 4-96

పాపచింత మదిలోనఁబారకుండా నిలిపితే
చేపట్టి దానములెల్లాఁజేసినంత ఫలము
**పాపచింతావిహీనస్య సర్వదానఫలం భవేత్** **1-430**

పాప ముడిగినఁగాని ఫలియించదు పుణ్యము
**నష్ట ఏవ కృతే పాపే పుణ్యం ఫలతి కస్యచిత్** **15-326**

పాపము మానినయట్టి బదుకొక్కటె సుఖము
**అపాపం జీవనం త్వేవ సర్వదా సుఖకరం నను?**
**(ఏకమేవ సుఖం లోకే పాపదూరం తు జీవనమ్)** **2-159**

పాపము సేయకుంటేనే బహుతపము
**అనాచరణం తు పాపస్య తపశ్చర్యైవ కేవలమ్** **2-241**

పాపమేమి సేసీని పగయేమి సేసీని
కాపాడే దేవుడే దగ్గర నుండఁగా
**శ్రీపతౌ రక్షకే పాపం శత్రుతా వా కరోతి కిమ్?** **10-43**

పాపానఁబుట్టిన మేను పాపమే సేయించుఁగాక
యేపునఁబుణ్యము తోవ యేల పట్టును?
**పాపేన జాతా తనురత్ర పాపే**
**లగ్నా భవత్యేవ న పుణ్యకార్యే** **3-123**

పామరునకుఁబొడమిన వైరాగ్యము
పరదూషణకే పని యవును
**అజ్ఞానినస్తు వైరాగ్యం పరేషాం దూషణే భవేత్** **15-317**



పాయమొకటి చాపలములు మానదు
**నవం వయో న త్యజేచ్చాపలాని కదాపి వా** **4-95**

పారే బండికింద పాదమేల చాఁచవలె?
**ధావతః శకటస్యాధః కిమర్థం నిక్షిపేత్పదమ్?** **10-49**

పాలు పాలే నీరు నీరే
**దుగ్ధం దుగ్ధం జలం జలమ్** **21-214**

పాలు దాగినమీఁద పై కుడుపులా?
**దుగ్ధపానానంతరం కిముపరిభోజ్యైః ప్రయోజనమ్?** **1-280**

పావనుఁడై ఫలమేది భక్తి గలిగినదాఁకా
**భక్తిశ్చేన్న భవేత్కో వా పావనత్వే ఫలోదయః?** **1-430**

పాసినకూటికంటే పస్తైనా మేలురా
**ఉపవాసో వరం నిత్యమన్నాత్ పర్యుషితాత్ ఖలు** **20-19**

పిండంతే నిప్పటి యట్లు
**యావత్ పిష్టం తావదపూపః** **2-393**

పిన్ననాడు గుణియైతే పెద్దనాఁడూ గుణి యౌను
**బాల్యే గుణీ చేద్బాలస్తు భవేచ్చానంతరం గుణీ** **24-317**

పిలిచి బిడ్డనిచ్చితే బిగుతురా?
**ఆహూయ కన్యాదానే తు కిం వా శాఠ్యం ప్రదర్శ్యతే?** **17-325**

పిలుపులోఁగానవచ్చు ప్రేమమెల్లాను
**ఆహ్వానే ప్రేమ సూచ్యతే** **22-237**

పుక్కట తుమ్మిదకును పువ్వులెన్ని కలిగినా
తక్కిన చుట్టపుపొందు తామరే కాదా
**వనే పుష్పాణి నైకాని బంధుః పద్మం త్వలేః ఖలు** **7-197**

పుక్కట తుమ్మిదకును పువ్వులెన్ని కలిగినా
తక్కిన చుట్టపుపొందు తామరే కాదా
**సత్యపి పుష్పబాహుల్యే పద్మమేవైతి బంభరః** **7-197**

పుక్కిట పట్టవచ్చునా పొంగేటి సముద్రము?
**ఉత్పతన్నుదధిర్భంగైర్గృహ్యతే చుళుకేన కిమ్?** **28-284**

పుట్టించ నేర్చిన హరి పూఁచి రక్షింపలేడా?
**జన్మదాతా శ్రీనివాసో రక్షితుం ప్రభవేన్న కిమ్?** **15-162**

పుట్టించిన హరి పూరి మేపునా?
**జన్మదాతా స భగవాన్ కిం తృణం భోజయత్యథ?** **1-495**

పుట్టించిన హరి పూరి మేపునా
**జన్మదాతా హరిః కిం న దత్తేఽన్నం జీవనాయ చ** **1-495**

పుట్టిన పూవునఁబిందె పొడమకుండీనా?
**సముద్భూతే తు కుసుమే జాయతే కిం న చాంకురః!** **24-184**

పుట్టుట సంశయము పోవుట నిశ్చయము
**సందిగ్ధమేవ జననం మరణం తు సునిశ్చితమ్** **4-64**
**(నిశ్చితం మరణం పుంసాం జననం సంశయావృతమ్)**

పుట్టుతిరిపేన కేలే భూషణములు?
**ఆజన్మభిక్షోః కిము భూషణైస్తు?** **20-135**



పున్నమా నమాసా నొక పోలికై నుందునటే?
**అమావాస్యా పూర్ణిమా చ సదృశే కిం కదాచన?** **28-432**

పులులు గుహలనుంటే పోలింప ఋషులా?
**గుహానివాసమాత్రేణ శార్దూలా ఋషయః కిము** **15-56**

పువ్వు తొడిమెఁబాసి వుండునా?
**పుష్పం కిం బంధనాద్వినా?** **13-362**

పువ్వులు ముడిచిన తల పూరి మోవవచ్చునా?
**పుష్పైరలంకృతం శీర్షం కిం భరేత్ ఘాససంచయమ్?** **27-512**

పువ్వులు ముడిచిన తల పూరి మోవవచ్చునా
**పుష్పైరలంకృతం శీర్షం ఘాసం వోఢుం కిమర్హతి?** **27-512**

పూఁచిన తొలుకర్మంబులు భోగించకపోవు
**పూర్వకర్మాణ్యవశ్యం తు భోక్తవ్యానీహ దేహినామ్** **3-495**

పూచిన శాఖలతోడఁ బొదలు వృక్షముకంటెను
కాచి పండిన ఫలము ఘనమౌఁగాదో
**వరం చ పుష్పితాద్వృక్షాత్ ఫలితః ఖలు సర్వతః** **15-341**

పూవుఁబరిమళములెప్పుడు రెండవునా?
**న పుష్పపరిమళే భిన్నే** **24-111**

పూవులపైఁగాసీఁబొరి ముండ్లపైఁగాసీని
ఆవల వెన్నెల కేమి హాని వచ్చీనా?
**కిం హీయతే చంద్రికయా సరంత్యా పుష్పకంటకే** **2-729**

పూవుల వేసినవారి బొగ్గిట వేతురా?
**సమ్మానితవతాం పుష్పైరంగారైస్తాడనం కుతః?** 20–246

పెంచి తమపెట్టుఁజెట్టు పెరికివేయ రెవ్వరు
**స్వపోషితం తరుం కోఽపి నోచ్ఛినత్తి కదాపి వా** 3–70

పెంచి యజ్ఞానతమము పెద్దల నెరఁగనీదు
**అజ్ఞానతమసాఽంధస్తు న జానాతి గురూన్ ఖలు** 2–30

పెళ్లిచెట్టు మందు గాదు
**గృహవృక్షో న చౌషధిః** 19–376

ప్రేమము లేని మాట పెదవిపైనే వుండు
**ప్రేమహీనం వచస్తు స్యాదధరోపరి కేవలమ్**
**(ప్రేమహీనం వచస్తావదోష్ఠాదేవ ప్రవర్తతే)** 11–14

పై పైఁజేదు దిననేల పంచదార నంజనేల?
**కిమర్థం కటు భుజ్యేత శర్కరాఽపేక్ష్యతే తతః?** 11–253

పొంచి కామాంధకారము పుణ్యము గానఁగ నీదు
**జనః కామాంధకారాద్వై పుణ్యకార్యం న పశ్యతి** 3–30

పొంచిన కోపము విడువక భోగము విడిచిననేమి?
**వినైవ కోపత్యాగేన భోగత్యాగేన కిం ఫలమ్?** 2–5
**అత్యక్త్వా కోపమత్యంతం భోగత్యాగేన కిం ఫలమ్?** 2–55

పొంచిన లోభివానికి భోగమే లేదు
**భోగో నాస్తి చ లోభినః** 15–103



పొందు లేనివారి కెల్లాఁబురుషోత్తముఁడే పొందు
**ఆశ్రయో నాస్తి యస్యాస్య హరిరేవాశ్రయః ఖలు** 3–291

పొలమెల్లాఁదిరిగిన తేటికి పూఁబొదయే నెలవు గదే
**భృంగస్య చరతః క్షేత్రే సూనకుంజం సమాశ్రయః** 25–478

పొలుపుగాఁ బెండ్లాడి పొంతనాలు చూడనేల?
**వివాహానంతరం కిం వా పరీక్షా గ్రహగతేర్ననుు?** 16–470

పోదిఁబరస్తుతి పుణ్యముకంటే
పాదుగ హరిఁదిట్టే పాపము మేలు
**పుణ్యాత్ పరస్తుతేః పాపం వరం తు హరినిందయా** 3–529

ఫలములందితే బంధము వీడదు
**ఫలప్రాప్తౌ తు బంధాన్న ముక్తిర్భవతి దేహినామ్** 1–483
**(విష్ణునిందాభవం పాపం పుణ్యాదన్యస్తుతేర్వరమ్)**

బంగారు గరఁగితేను పైపై వన్నె యెక్కేదే
**కాంచనే తు ద్రవీభూతే కాంతిస్తస్యాభివర్ధతే** 17–21

బంటు లైనవారిఁగంటే పని సేయింతు రేలికెలు
**సేవకేషు తు దృష్టేషు ప్రభుః సేవాం జిఘృక్షతి** 15–307

బత్తి సౌఖ్యమునకుఁబాణము
**సుఖస్య మూలం భక్తిః స్యాత్** 5–140

బలము గల రాజుకు భయమేమియు లేదు
**రాజ్ఞో బలవతో భీతి ర్నైవ లోకే భవేత్సదా**
**(న భయం బలవతో రాజ్ఞః)** 2–254

బలిమి తీపులలోనఁబ్రాణమే తీపు
**మధురేషు మధురః ప్రాణః**
**స్వాదుష్వపి సమేషు స్యాత్ స్వాదిష్ఠః ప్రాణ ఏవ హి** **3-551**

బలిమి లేనివారికి పరమాత్ముడే బలిమి
**బలహీనజనస్యేహ పరమాత్మా బలం మహత్**
**(నిర్బలస్య బలం దైవమ్)** **3-291**

బలమెంతైనా గద్దు పాపములు సేయఁగా
చలపట్టి పుణ్యాలకు సత్త్వ లేదు
**పాపాని కర్తుం తు మహాబలం పునః**
**పుణ్యాని కర్తుం తు న శక్తిరస్తి** **15-199**

బలువుడు కసపు చేపట్టిన మేరువే కాక
**మేరుర్భవతి బలినా స్వీకృతం తృణమప్యథ** **20-579**

బలసి కోతి యడవి నుంటే వనవాసమా?
**యది స్యాద్వానరోఽటవ్యాం వనవాసో న తస్య తత్** **15-56**

బలుసంసారపు పొందు పాముతోడి పొత్తు సుండీ
**సంసారేణ చ యో బంధః సంబంధస్తూరగేణ సః**
**(సంసారబంధః పుంసాం తు సంబంధోఽహ్యహినా ఖలు)** **1-494**

బాధకు నోపనివాఁడు పాపము సేయనేల?
**యస్తు బాధాం న సహతే కిమర్థం కురుతేఽజినమ్?** **10-30**

బిడిసిన కార్యము పొందై చేకూరినయపుడు
అదరిన సంతసమెంతంతనవచ్చునే మతికి
**సందిగ్ధఫలకార్యే తు సిద్ధే మోదో మహాన్ ఖలు** **15-173**



బిడ్డలేమి యియ్యఁగాను ప్రేమముతోఁగన్న తల్లి
వెడ్డు వెట్టి చన్నిచ్చి వెసఁబెంచును?
**కిం వా దదంతి శిశవస్త్వితి మాతరః స్వం**
**స్తన్యం ప్రదాయ నను తాన్ పరిపోషయంతి?** **15-33**

బెరసి యినుముతోడి యగ్గి పెట్టు పడక యేల మాను?
**వహ్నిశ్చ భజ్యతే నూనమయసా సహ సంగతా** **15-438**

భంగించి గరుడుఁడుండఁబాము లేల యుండు?
**గరుడే సతి గంభీరే కిం తిష్ఠంత్యురగాః పురః?** **15-109**

భావింప కాయ పండౌతా పండు కాయ యేలవును?
**న ఫలం తు శలాటుః స్యాత్ శలాటుస్తు ఫలం భవేత్** **15-154**

భారమైన వేపమాను పాలు పోసి పెంచినాను
తీరని చేఁదే కాక తియ్య నుండేనా
**దుగ్ధసిక్తోఽపి కిం నింబో మాధుర్యగుణమాప్నుతే?** **1-287**

భువి సంసారికి పుత్రులే బ్రహ్మము
**భువి సంసారిణః పుత్రా బ్రహ్మతుల్యా న సంశయః**
**(పుత్రా ఏవ పరబ్రహ్మ భువి సంసారిణః ఖలు)** **1-457**

భూమిలో దొంగకు చింత పొద్దుపైనే వుండు
**చోరస్య చింతా భువి బ్రధ్న ఏవ** **15-377**

భోగమూలమైనది యీ పొందైన సంసారము
ధనమూలమైనది యీ తగిన ప్రపంచమెల్లా
**భోగమూలస్తు సంసారో ధనమూలం జగత్ ఖలు** **3-91**

భోగించకేలఁబోవుఁబుట్టిన జన్మఫలము?
**అవశ్యమేవ భోక్తవ్యం జన్మనస్తు ఫలం ఖలు** **4-135**

మంచితనాన వచ్చేది మచ్చరించఁగా వచ్చీనా
**సామ్నా సుసాధం యల్లోకే మాత్సర్యేణ న తత్ ఖలు** **14-138**

మంచి మాటలాడఁగాను మరి కోపించఁగరాదు
**అనుకూలం భాషమాణం నైవ కుప్యేత్ కదాచన** **16-540**

మక్కువతో వింటేను మాటలాడవచ్చుఁగాక
**ప్రేమ్ణా తు యది శ్రూయేత భాషణం సుకరం ఖలు** **15-484**

మక్కువమగఁడు లేని మనువు నిల్చునా?
**దాంపత్యం న స్థిరం తిష్ఠేత్ వినా స్నిగ్ధం పతిం ఖలు** **2-130**

మక్కువ లేనిచోట మాట లేమిటికే?
**వాచస్తు తత్ర కిం యత్ర స్నేహో నాస్తి పరస్పరమ్?** **17-374**

మగఁడు మన్నించినదే మగువ
**పత్యుః ప్రేమైకపాత్రం యా సైవ స్త్రీష్వతిరిచ్యతే**
**(పత్యురాదరమాప్తా యా సైవ రామా రసాతలే)** **17-227**

మగఁడు మన్నించిన మగువది భాగ్యము
**యా భర్తురభిమతా నారీ తస్యా భాగ్యం ప్రశస్యతే** -

మగఁడు మన్నించేదాని మాటలెల్లాఁజక్కనే
**భర్తురాదరపాత్రస్య సత్యా వాచో మనోరమాః** **22-147**



మగనిపై బత్తి సేసె మగువ యొక్కరితె
తెగి పరలోకము సాధించీనట
**పత్యౌ భక్తిమతీ నారీ పరలోకం సమాప్నుతే** **2-352**

మగవాఁడేమి సేసినాఁజెల్లును
**కృతం యత్ కిమపి పుంసా తద్యుక్తం భావ్యతే భువి** **27-9**

మగవాఁడేమి సేసినాను మరి యేడా నెగ్గు లేదు
**కరోతు యత్కిమపి వా పుమాన్ నైవాస్తి దుష్టతా** **24-516**

మగువలకు బలిమి మంచితనమె
**సాధుతైవ బలం స్త్రీణామ్** **29-72**

మగువలెంత మేటైనా మగవానికే లోను
**మహత్త్వేఽపి స్త్రియః పుంసామధరా ఏవ కేవలమ్** **27-417**

మచ్చరము గలిగితేను మనసు లొక్కటి గావు
**హృదయాని మాత్సర్యాత్ నైకాని తు భవంత్యుత** **25-417**

మచ్చరము లేకున్నను మనసే రామరాజ్యము
**మాత్సర్యహీనం యది మానసం తు**
**తద్రామరాజ్యం ఖలు నిశ్చయేన**
**(మనో మాత్సర్యహీనం చేత్ రామరాజ్యం తదేవ వై)** **2-362**

మచ్చిక నాకలివేళ మంచి విరు లింపవునా?
**బుభుక్షితం వరం కిం వా తర్పయంతి సుమాని తు**
**(బుభుక్షితైర్నరైః కిం వా భుజ్యంతే కుసుమాని తు)** **9-11**

మచ్చిక నాకలివేళ మంచి విరులింపవునా!
**బుభుక్షితాయ పుష్పాణి రోచంతే కిం కదాऽపి వా? 9-42**

మచ్చికైన మాటల మనసెల్లాఁగరఁగును
**ప్రేమపూర్వకవాగ్భిస్తు ద్రవీభవతి మానసమ్ 16-483**

మత్తుఁడై మండేదే మనుజుని స్వభావము
**మదేన జ్వలనం చైవ స్వభావో మనుజస్య తు 3-515**

మత్సరాలు లేనివారి మాటలెల్లాఁజక్కనే
**మాత్సర్యం నాస్తి యేషాం తు వాచస్తేషాం సమంజసాః 27-251**

మదనాతురుఁడొకరి మాటలు వినేనా?
**శృణోతి మదనావిష్టః కిమన్యస్య వచాంసి వా? 16-274**

మదనాతురునికి మరి వివేకము లేదు
**మదనావిష్టస్య పుంసో వివేకో నైవ దృశ్యతే 15-103**

మదించిన సంసారికి మరి తనివే లేదు
**తృప్తిర్నాస్త్యేవ మత్తస్య భువి సంసారిణః ఖలు**
**(సంసారిణో మదాంధస్య తృప్తిరేవ న దృశ్యతే) 3-121**

మనసు కలిసినపుడే మాట లింపులౌతాయి
**సౌమనస్యే తు లసతిం హృద్యం సంభాషణం భవేత్ 19-279**

మనసుకు మనసే మరి సాక్షి
**మన ఏవ మనఃసాక్షి 26-525**

మనసునఁబాలు దాగ మతి కడుపు నిండునా?
**కిం వా కుక్షిః ప్రపూర్యేత దుగ్ధపానే హృదా కృతే? 11-410**



మనసు నమ్మిన సతి మరి యనుమానించదు
**విశ్వాసవతీ చిత్తే సతీ నైవాభిశంకతే 29-125**

మనసు నిర్మలమైతే మాట విన నింపౌను
**నిర్మలం చేన్మనో వాచా శ్రావ్యా భవతి సర్వదా**
**(వచో భవతి సుశ్రావ్యం నిర్మలం తు మనో యది) 16-8**

మనసు పాలు దాఁగ మతి కడుపు నిండునా?
**దుగ్ధే తు మనసా పీతే కిం తృప్తిరుదరస్య వా? 19-410**

మనసు ముట్టినఁగాని మాటలూనుఁజవి గావు
**చేతః స్పృశంతి చేదేవ వాచో రుచ్యా భవంతి హి 7-39**

మనసులు గలసితే మాటలాడ నింపు పుట్టు
**మనసామైకమత్యే తు మతిర్భవతి భాషితుమ్ 22-358**

మనసులోని నొప్పికి మందు లేదు
**వేదనాయాస్తు మనసో నాస్త్యౌషధమథ క్వచిత్**
**(నాస్త్యౌషధం మనోవ్యాధేః) 7-196**

మనసు లొడఁబడితే మాఁటలకుఁజోటు గద్దు
**ఐక్యే తు మనసాం వాగ్భిర్వ్యవహారో భవేత్ ఖలు 29-454**

మనసులో కోపమెల్ల మాటలాడక తీరదు
**కోపస్తు మానసే జాతో న శామ్యేద్భాషణం వినా 22-91**

మనసు లేకములైతే మాటలు సమ్మతులేను
**మనసామైకమత్యే హి వచసామేకతా భవేత్ 19-279**

మనసులోని వలపు మాటలలోనే తోచు
**మనోగతం ప్రేమ వచస్సు భాసతే** **18-88**

మనసులోపలి చింత మాటలోనే కానరాదా?
**చింతా మనోగతా పుంసో నూనం వాచి ప్రతీయతే** **9-137**

మనసు వచ్చితేను మాట లింపౌను
మనసు వచ్చినపుడు మాటలెల్లాఁజవులౌను
**సానుకూలే తు మనసి వాచోఽపి మధురాః ఖలు** **12-255**
**15-438**

మనసు రానిచోట మాటలాడుకంటె
మునుపనే తనలోన మోనమే సుఖము
**సౌమనస్యం న చేదస్తి వరం మౌనం తు భాషణాత్** **26-161**

మనసెఱిఁగిన చోట మాటలు సోదించనేల?
**మనస్తత్త్వేచ జ్ఞాతేతు వచసాం శోధనం కుతః?** **21-426**

మనసొక్కటైతేను మాటలూ నొక్కటే యౌను
మనసొక్కటైతేఁగా మాటలొక్కటయ్యేది?
**మనసామైక్యభావే తు వాచామైక్యం భవేత్ ఖలు**
**22-15, 24-317**

మనుజుఁడై ఫలమేది మతి జ్ఞానియౌదాఁక
**జ్ఞానీ చేన్న భవేత్ కిం వా ఫలం మనుజజన్మనః?** **1-430**

మనుజులే కారా మహారుషులును?
**ఋషయోఽపి నరాః ఖలు** **1-404**



మన్నునఁబుట్టిన కాయము మన్నున నణఁగేటిడింతే
మిన్నులమీఁదికిఁబోవదు మెరయుచు నెంతైనా
**కాయస్తు జాతో మృది లీయతే పున-**
**ర్మృద్యేవ నైవోపరి యాతి విద్యుతా** **3-404**

మఱచిన పద్యము దలఁపయినయపుడు
వొట్టిన సంతసమెంతని వొనఁగూడును మతికి
**స్మృతే తు విస్మృతే పద్యే మన ఆనందతుందిలమ్**
**(విస్మృతే స్మృతిమాయాతే పద్యే మోదో మహాన్ ఖలు)** **15-373**

మలయాద్రి మాకులును మహిమీఁది మాకులును
చలమున నెంచి చూడ సరి యౌనా!
**మహ్యాం చ మలయాద్రౌ చ వృక్షా నైవ సమాః ఖలు** **2-44**

మహిలోన రోగములు మాన మందు గద్దు గాక
సహజగుణము మాన్పఁజాలు మందు గలదా?
**అస్త్యౌషధం శమయితుం భువి రోగజాతం**
**నైవాస్తి ఖల్విహ గుణం సహజం నరాణామ్** **4-83**

మహిఁగనకాద్రికి మరి పైఁడి వలెనా?
**అపేక్ష్యతే కిం కనకం కనకాద్రిర్మహీతలే?** **2-68**

మాకులు మాటలాడవు మౌనవ్రతములా?
**వృక్షాస్తు నైవ భాషంతే నైవ మౌనవ్రతం తు తత్** **15-71**

మాఁగితే కాయే కాదా మంచి ఫలమయ్యేది?
**పక్వః శలాటుః ఖలు సత్ఫలం స్యాత్** **13-380**

మాట జవదాటని మగవాఁడు గలిగితే
ఆటదాని భాగ్య మేమని చెప్పేదే?
**వాచోఽనువర్తీ భర్తా చేత్ గృహిణ్యా భాగ్యమేవ తత్**
**ఆజ్ఞానువర్తీ యస్యాస్తు భర్తా సా భాగ్యశాలినీ** **7-147**

మాట జవదాటని మగవాఁడు గలిగితే
ఆటదాని భాగ్య మేమని చెప్పేదే
**ఆజ్ఞానువర్తీ భర్తా చేత్ స్త్రియా భాగ్యం ప్రశస్యతే** **7-147**

మానని కాముకులకు మగువలే దైవము
**వనితా ఏవ దైవం తు పరమం కామినామిహ** **1-498**
**రామా ఏవ దైవం తు కాముకానాం పరం ఖలు** **1-498**

మానినుల అలకలు మాటలాడుదాఁకానే
**భాషణాంతస్తు కోపః స్యాత్ కోపనానాం ప్రియేషు చ** **25-235**

మాపులే మరణములు రేపులే పుట్టువులు
**జననాని ప్రభాతాని రాత్రయో మరణాని చ** **2-157**

మాయల నొప్పికి మందే లేదు
**నాస్త్యౌషధం కృత్రిమవేదనాయాః** **17-422**

మారుమాటలాడకుంటే మరి వాదులే లేవు
**న సంత్యేవ వివాదాస్తు వచనం న చేత్పునః** **27-355**
**ప్రతిభాషా న చేన్నైవ వివాదాః సంతి భూతలే** **27-355**



మారుసవతులు రాని మను వొకటే మంచిది
**సపత్నీరహితమాంగల్యం సతీనాం తు ప్రశస్యతే** **14-471**
**సపత్నీహీనదాంపత్యం సతీనాం తు ప్రశస్యతే** **14-471**

మింగిన కడికిఁక చవులా?
**కా రుచిః కబళస్యాథ నిగీర్ణస్య భవేత్పునః?** **20-226**

మింగిన కడికి యికఁజవులెంచనేల?
**నిగీర్ణే కబళే తస్య రుచేః కావా కథా పునః ?** **7-294,485**

మించిన కృతఘ్నునికి మేలెన్నఁడును లేదు
**కృతఘ్నస్య జనస్యాత్ర శుభం నాస్తి కదాచన** **3-121**

మించైన బంగారము మెఱుఁగై తా నుండుఁగాక
కంచానఁబెట్టుకొంటే నాకలి దీరునా?
**భాస్వత్సువర్ణం పాత్రస్థం క్షుధాం దూరీకరోతి కిమ్?** **17-183**

మిక్కిలి నీట మీనున కది స్నానమా?
**మీనస్య కిం వా తత్ స్నానం యత్ సదా జలమీలనమ్** **15-56**

మిక్కిలిఁజేసే పాపమే మీఁద నరకమై తోఁచు
నిక్కి తానే అద్దములో నీడైనట్లు
**స్వయం తు పాపం నరకం పరత్ర**
**విభాతి రూపం స్వ మివాథ దర్పణే** **4-93**

మిన్నక వనములలో మెఱయుఁగోవిలకంటెను
వున్నతంబైన నాద మొప్పిదమౌఁగాక
**పికాద్వనేషు చలతో కుహూనాదో విశిష్యతే** **15-341**

మీటైన గురువుకంటే మీఁద రక్షకుఁడు లేదు
**న గురో రక్షకోఽన్యోఽస్తి** **1-443**

మీల పిల్లలఁబాలు వోసి వెంతురా?
**క్షీరం తు పాయయిత్వా కిం పోష్యంతే మత్స్యశాబకాః?** **7-182**

ముంగిట నిల్లాలుండఁగ ముట్టఁగోరుఁబరస్త్రీల
**గృహాంగణేఽస్తి గృహిణీ, పరస్త్రీకామనా కుతః?** **3-290**

ముంగిట నిల్లాలుండఁగ ముట్టఁగోరుఁబరస్త్రీల
**గృహాంగణేఽస్తి గృహిణీ పరస్త్రీకామనా కుతః?** **3-290**

ముంచి ముంచి నీటిలోన మూల నానఁబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
**కుఠారస్త్వతిసిక్తోఽపి జలే కిం మృదుతాం వ్రజేత్?** **1-287**

ముంజేతి కంకణాని కద్దమా?
**మణిబంధే కంకణం తు దర్పణం కిమపేక్షతే?** **17-44**

ముందరఁబారెడి తేరు ముంచి వెనకా పులి
**పురో ధావన్ రథః పశ్చాత్ భీకరో వ్యాఘ్ర ఏవ చ** **15-94**

ముక్కు గొప్పదైతేను మోమునకు సింగారము
**ముఖస్య భూషణం నాసా దీర్ఘా ఖలు నృణాం భవేత్** **18-56**

ముగురెరిగిన పని మూఁడు లోకాలెఱుఁగు
**త్రిభిర్జ్ఞాతస్తు విషయస్త్రిలోకైర్జ్ఞాత ఏవ చ**
**(త్రిభిర్జ్ఞాతం తు వృత్తాంతం త్రిషులోకేషు వ్యాప్నుతే)** **18-507**



ముగ్గుపిండి అట్లకు మొదలయ్యీనా?
**అలంకరణపిష్టం కి మపూపేభ్యోఽర్హమేవ చ?**
**అలంకారాయ యత్ పిష్టం తదపూపాయ నైవ హి** **11-160**

ముట్టి కట్టితే వెన్నెల మోపులయ్యీనా?
**చంద్రికా శక్యతే కిం వా బద్ధుం కేనాపి భూతలే?** **17-183**

ముడిచివేసిన పువ్వు ముడువ యోగ్యము గాదు
**న కేశాలంకృతం పుష్పం యోగ్యం పునరలంకృతౌ** **2-494**

ముంతనీట బడబాగ్ని ఆరునా?
**బడబాగ్నిస్తు శామ్యేత్ కిం కించిన్మణికవారిణా?** **15-10**

ముల్లు ముంటనే కాక ముసలానఁదీరేనా?
**కంటకః కంటకేనైవోత్పాట్యతే ముసలేన న** **16-346**

ముల్లు ముంటనే తీరే ముసలమేటికి?
**కంటకం కంటకేనైవోన్నీయతే ముసలేన కిమ్?** **26-180**

మురహరి శరణని మొక్కిన శిరమున
మూఢులకు మొక్క నుచితములా?
**నతేన శిరసా విష్ణుం మూఢాన్ నంతుం న యుజ్యతే** **2-313**

మూలధనమున్నా ముంచి దానధర్మములు
తాలిమితో నిచ్చినదే దాఁపురమై నిల్చును
**దానధర్మేషు యద్దత్తం తద్ధనం భవతి స్థిరమ్** **2-260**

మెండైన బ్రాహ్మణుండు మెట్టు భూమి యొకటే
చండాలుఁడుండేటి సరిభూమి యొకటే
**ఏకైవ వాసభూమిస్తు చండాలస్య ద్విజస్య చ** **2-385**

మెచ్చులేని చోట మంచి మేలు గలిగె నేమి నెలవు?
**ప్రశంసారహితం స్థానం లాభదం త్వపి సాధు న** **5-55**

మెత్తని నేల నుండవా మేటియైన కొండలు?
**కిం వా న సంతి కఠినాః శైలా మృదుని భూతలే?** **7-40**

మెలఁగి సూర్యుఁడొక్కఁడును మిక్కిలి వెలుగగా
వెలలేని దీపములు వేయి నేమిటికి?
**ప్రదీప్తే సూర్య ఏకస్మిన్ కిం దీప్తానాం సహస్రకైః?** **3-187**

మేటి వైరాగ్యముకంటే మిక్కిలి లాభము లేదు
**వైరాగ్యాదుత్తమాదన్యో లాభో నాస్తి జగత్త్రయే**
**(వైరాగ్యాత్తు సతో నాస్తి లాభో జగతి జీవినామ్)** **1-443**

మేదినిఁదిరుగాడ మెట్లు వలెనా?
**కిం సోపానాన్యపేక్ష్యంతే మేదిన్యాం భ్రమణాయ తు?** **2-68**

మొక్కుకు లోనైనవాఁడు మునుకొని మెచ్చఁడా?
**నమస్కృతో జనోఽవశ్యం ప్రశంసతి సముత్సుకః** **28-36**

మొగము చూడకుండఁగా మొక్కవచ్చునా?
**ముఖం త్వదృష్ట్వా కిం కర్తుం నమః శక్యేత వా పునః?** **16-49**

మొగము చూడకుండితే మోహమేదుండునే?
**ముఖే త్వదృష్టే మోహః క్వ?** **25-28**



మొగమెత్తి నాయకుఁడు మోహముతో చల్లేటి
నగవే కోటిలాభము నాతులకును
**పత్యుః సమోహహాసస్తు లాభః స్త్రీణాం మహాన్ ఖలు** **12-304**

మొదలుండఁగొనలకు మోచి నీళ్లు వోయనేల?
**స్కంధే సతి జలం కిం వా పాదపాగ్రేషు స్నప్యతే** **1-466**

మొనసి మాటాడించఁగా మోనమున నుండరాదు
**సజ్జనో న వహేన్మౌనం భాషితోఽన్యేన కేనచిత్** **16-441**

మొయిలువంటి వయసు ముడియ గట్టఁగరాదు
**వయస్తు మేఘసదృశం న బద్ధుం శక్యతే ఖలు**
**(ఘనీభవతి వా వాయుర్బద్ధో మూతే కదాచన)** **11-31**

మెఱయ పరుసముంటే మఱి పై డే మిను మేమి?
**యది హస్తే స్పర్శవేధీ స్వర్ణం చాయః సమే ఖలు?** **15-54**

మొలకలే పెరిగితే మూకమాకులు గావా?
**ప్రరూఢాస్త్వంకురాః కిన్ను న రోహంతి తరువ్రజాః** **28-67**

మోహము విడుచుటే మోక్షమది
దేహ మెఱుఁగుటే తెలివీ నదె
**మోహత్యాగస్తు మోక్షః స్యాత్ దేహజ్ఞానం తు జ్ఞానితా** **1-263**

మౌనాన నుండేటివారి మాటలాడించఁగరాదు
**మౌనేన వై స్థితాన్నైవ భాషయేద్బుద్ధిమాన్ నరః** **25-414**

యిను మినుమే పసిఁడిఁక నయ్యీనా?
**అయః కింవా భవేత్ స్వర్ణమ్?** **17-423**

యెంచరాని సిరులవి యెన్ని గలిగినా
కంచములోని కూడే కలిగినది
**అమితాస్వపి సంపత్సు పాత్రేఽన్నం ఖలు సుస్థిరమ్ 3-538**

యెంతే మేలుఁగీ డే కాలము ఎప్పుడు నుండదు
**సుఖం వా దుఃఖం వా నహి భవతి నృణాం సదైవ 1-188**

యేమీ నెరుగనివానికి యింద్రియములే దైవము
**ఇంద్రియాణ్యేవ దైవం తు మూర్ఖాణాం జగతీతలే 1-498**

యేలిక గల బంటుకు యే విచారము లేదు
**భటస్య ప్రభుమతో కాచిచ్చింతా నాస్త్యేవ భూతలే 2-254**
**కింకరస్య ప్రభుమతః కాపి చింతా న విద్యతే 2-237**

యోగము దెలియక పలుచదువులు దెలిసిన నేమి?
**యోగజ్ఞానం వినా నైకవిద్యాలాభేన కిం ఫలమ్? 2-55**

రాజసానఁదిట్టితేను రామలు మరుగుదురా?
**కోపేన దూషితా రామా అనుకూలా భవంతి కిమ్? 11-226**

రామనుఁగనుఁగొంటేఁగరఁగు ఱాయి యైనాను
**స్త్రియాస్తు దర్శనేనైవ పాషాణోఽపి ద్రవీభవేత్ 17-247**

రోసినఁగాని సుజ్ఞానరుచి పుట్టదు
**రుచిర్భవేత్తు సుజ్ఞానే వైరాగ్యే సతి దేహినామ్ 15-326**

ఱట్టు పెట్టేవానికంటే ఱాయి మేలు
**నిందాం విదధతః పుంసః పాషాణం తు వరం ఖలు 14-428**



లలనల మనసులు లక్కవంటివి
లక్కవంటివి లలనల మనసులు
**లాక్షాసదృక్షం ఖలు మానసం స్త్రియః 16-576**
**26-470**

లోకమే బ్రహ్మము లోలునికి
**లోక ఏవ పరబ్రహ్మ లోలుపస్య జనస్య తు 1-457**

లోకమే బ్రహ్మము లోలునికి
**లోకస్తు భావ్యతే బ్రహ్మ పుంసా లోలాత్మనా ఖలు 1-457**

లోలితసముద్రము లో తెట్టు గానఁగవచ్చు
**ద్రష్టుం కథం శక్యతే ను లోలితాబ్ధేరగాధతా? 14-585**

వంటక మొక్కటైనా వడ్లపేర్లు వేరులు
**పాక ఏకోఽపి నామాని ధాన్యానాం వివిధాని చ 27-468**

వంతుకుఁజూచితే నుప్పు వడి దెల్లనై యుండితే
సంతతము కప్పురము సాటి వచ్చీనా?
**శ్వేతేఽపి లవణే కిం తత్ కర్పూరేణ సమం భవేత్?**
**రూపసామ్యేఽపి లవణం స్యాత్కర్పూరసమం కిము? 23-88**

వచ్చినంతే లాభము
**యావాన్ ప్రాప్తస్తావాన్ లాభః 8-200**

వచ్చు సురతాంతమున వైరాగ్యము
**సురతాంతే తు వైరాగ్యమ్ 15-232**

వట్టి విచారములేల వలవని చింతలేల
దిట్టతనాన రక్షించ దేవుఁడుండఁగాను
**సమర్థే రక్షకే దేవే చింతాః సర్వా నిరర్థకాః** **10-25**

వడిగొన్న వాన లేని వఱదలు గలవా?
**వినా ప్రభూతవర్షాంస్తు ప్రవాహాః సంభవంతి కిమ్?** **20-330**

వత్తిలోపలి నూనెవంటిది జీవనము
**వర్తిస్థస్నేహతుల్యం హి జీవితం భువనే నృణామ్** **1-328**

వనితకుఁబతిమీఁది వలపే మూలధనము
**పత్యౌ యత్ ప్రేమ నారీణాం తాసాం మూలధనం హి తత్**
**(పత్యౌ పరం ప్రేమధనం స్త్రియః ఖలు)** **12-511**

వనితలకుఁబతికి వలపే కీలు
**పతీనాం చ సతీనాం చ మూలం ప్రేమైవ కేవలమ్** **12-295**

వనితల కోపాలు వలపు లౌను
**భవంతి వనితానాం తు కోపాః స్నేహా భవంత్యుత** **13-426**

వయసు మొయిలువంటిది
**వయస్తు మేఘసదృశమ్** **25-252**

వలపు సిగ్గు లెరుగునా భువి?
**న జానాతి హ్రియం మోహః** **16-189**

వసమౌను మదగజమైనాను
వసము గాదెంతైనా వయోమదము
**మత్తో గజోఽపి వశ్యః స్యాత్ న వశ్యస్తు వయోమదః**
**(మత్తో వనగజోఽపి స్యాత్ వశో నైవ వయోమదః)** **15-259**



వాడలో మంచిగుణము వాసివన్నెఁదెచ్చుఁగాక
యేడనైనా యపకీర్తి హీనమే కాదా!
**యశస్తు లభ్యేత గుణైః ప్రశస్తైః**
**సర్వత్ర హీనా ఖలు చాపకీర్తిః** **15-446**

వాన పలుమారులైతే వరదలే రా
**బాహుళ్యే ఖలు వర్షాణాం ప్రవాహాస్సంభవంతి హి** **8-484**

వాముల నిత్యభోగికి వైరాగ్యమేది?
**నిత్యం తు భోగసక్తస్య కుతో వైరాగ్యమేవ చ?** **25-205**

వాసులఁజందురులోనె వరిఁగందు కద్దు గాక
కాసే వెన్నెలలోనఁగందు కలదా
**చంద్ర ఏవ కళంకస్తు చంద్రికాయాం న దృశ్యతే** **9-75**

విత్తక తొలుతే పైరు వేరే కలుగునా?
**బీజావాపాత్పూర్వమేవ కిం సస్యం జాయతే భువి?** **20-330**

విత్తుమీఁదటి పొల్లువిధము దేహము
**బీజోపరి తుషాతుల్యా తనుస్తు ప్రాణినామిహ** **1-328**

విత్తొకటి పెట్టితేను వేరొకటి మొలచునా?
**ఉప్తే తు బీజ ఏకస్మిన్ కిమన్యస్త్వంకురో భవేత్?** **3-478**

విత్తొకటి వెట్టఁగాను వేరొకటి మొలచీనా?
**ఉప్తబీజస్యైవ వృక్షో జాయతే న హ్యన్యవృక్షః** **4-186**

విన్నవించే నేర్పు గలితే వీనుల కింపౌను
**విజ్ఞప్తి ర్నిపుణా యుక్తా శ్రోత్రపేయా భవేన్నను?** **-**

విరులకుఁదుమ్మిదలు మ్రోయుగాక చిగురుల మూఁకలకు మ్రోసునా?
**పుష్పైస్తు భృంగా ఝుంకారం కుర్వంతి నతు పల్లవైః** **22-99**

విరుల తేనె చూచి తేఁటి విడువనేర్చునా
**త్యక్తుమిచ్ఛంతి కిం పౌష్పం మధుపా మధురం మధు?** **15-438**

వుండక పోయ్యేటివెల్లా వొకఁడు నిలుపలేడు
అందనె వచ్చేటివెల్లా అడ్డగించలేడు
**నాశో నైవ నిరుద్ధ్యేత వస్తూనాం కేన వాఽ పృథ**
**ప్రాప్తిశ్చేన్న నిరుద్ధ్యేత వస్తూనాం కేన వాఽ పృథ** **15-84**

వుప్పతిల్లుఁగోవిలకు నొగి వసంతకాలము
చెప్పుదురా యెవ్వరైనఁజెలఁగి యేఁటేఁటను
**నివేద్యతే కేన మధూదయః పున-**
**ర్వర్షే చ వర్షే చ పికోత్కరాయ** **9-27**

వుప్పు వేసి పొత్తు గలయవచ్చుట
**లవణం ప్రదాయ మనుజో భాగస్వామ్యమపేక్షతే** **11-174**

వూహ గలవారికి వుపమలు దోఁచును
**ఊహస్తు యేషాం తేషాముపాయాః సుగమాః ఖలు** **12-168**

వెంట వెంటఁదిరిగేటి విభుఁడు గలిగితేను
యింటిలోని యిల్లాలి పుణ్య మేమి చెప్పవచ్చు?
**ఆత్మానుసారీ భర్తా చేత్ గృహిణ్యాః పుణ్యమేవ తత్** **7-147**
**యది స్వామనుసరన్ భర్తా గృహిణీ సా పుణ్యభాక్ ఖలు** **7-147**



వెక్కసపుమాటలు వేమారు నాడఁగ రాదు
**వాచస్తు దుస్సహా నైవ సతా వాచ్యా ముహుర్ముహుః** **12-178**

వెతలఁబొరలే ఘనవిభవముకంటే
అతిపేదరిక మది సుఖము
**వ్యథాభిః ప్రాప్తవిభవాద్వరం దారిద్ర్యమేవ తు**
**(దారిద్ర్యమేవ సుఖదం విభవాద్దుఃఖకారణాత్)** **4-455**

వెదకనేటికి నేయి వెన్న చేతఁబట్టుకొని
**నవనీతం కరే ధృత్వా ఘృతం మృగయతే జడః** **2-476**

వెన్న నున్నగా నూర వెస నుక్కు గుండ్లేల?
**అయఃపిండైస్తు కోవాఽర్థో నవనీతస్య ఘర్షణే?** **15-124**

వెన్నెలకెక్కడి వేఁడి విరులకెక్కడి వాఁడి?
**కుసుమానాం క్వ నైశిత్యం చంద్రికాయాః క్వచోష్ణతా?** **28-213**

వెలపెట్టి కొంటే రాదు వేడుకైన వలపు
**క్రేయం నైవ తు మూల్యేన హృద్యం ప్రేమ కదాచన** **29-500**

వెలయఁదినఁగ నదె వేమైనఁదీపవును
**మధురో భవతి నింబోఽపి భుక్తే తస్మిన్ పునః పునః** **9-22**

వెలయ నగ్ని పొంతనున్న వెన్న గరఁగ కేల మాను?
**నవనీతం త్వగ్నిపార్శ్వే ద్రవత్యేవ న సంశయః** **15-438**

వెలుపలి కాంక్షలు వుడుగక విధు లుడిగిన నేమి?
**కాంక్షాస్త్వపరిత్యజ్య కర్మ సంత్యజ్య కిం ఫలమ్?** **2-55**

వేగమె లోపల గడుగక వెలి గడిగిన నేమి?
**అంతఃశుద్ధ్యా వినా కింవా బాహ్యశుద్ధ్యైవ కేవలమ్?** **2-55**

వేడుకపడు సంసారమే విసిగించు
**సంతోషజనకః సంసారస్త్వంతే బాధాకరః పరమ్** **10-60**

వేడుకపడు సంసారమె విసిగించు వెనక
**ఆదౌ మోదకరోఽప్యంతే సంసారో బాధతే నరాన్** **10-60**

వేడుక చంద్రోదయము వెన్నెల లేకుండునా?
**సతి చంద్రోదయే కిన్ను చంద్రికా న సముద్భవేత్?** **21-463**

వేడుకకు వెల లేదు వెన్నెల కెంగిలి లేదు
**మోదస్య మూల్యం జ్యోత్స్నాయాశ్చోచ్ఛిష్టత్వం కదాఽపి న** **21-7**

వేడుకపడు సంసారమె విసిగించు వెనక
**ఆదౌ చ సుఖదసంసారః బాధతే తు తతః పరమ్** **10-60**

వేఁపచేదు వండితేను వెస నేల బెల్లమవును?
**తిక్తనింబపరీపాకే గుడం నైవ సముద్భవేత్** **3-123**

వేపమాను చేదు మానీనా?
**క్వ నింబః కటుతాం వినా?** **4-345**

వేము చవి వేమెరుఁగునా?
**జానాతి నింబః స్వరుచిం పునః కథమ్?** **24-116**

వేళఁజంద్రోదయమైతే వెన్నెల గాయకుండునా?
**సతి చంద్రోదయేఽనంతే చంద్రికా ద్యోతతే న కిమ్?** **25-316**



వేళ వచ్చినఁదామర విరియకమానునా
**కాలే ప్రాప్తే తు జలజం వికసత్యేవ విస్ఫుటమ్** **24-184**

వేవేలు చదువు చదివి ప్రాకృతుల వేడుచు దిరిగినను నవ్వరా?
**అధీతవిద్యో యది ప్రాకృతాన్ జనాన్**
**యాచేత కిం నాపహసంతి తం జనాః?** **15-212**

వేసవి యైతే యెండలు గాయకుండునా?
**గ్రీష్మకాలే న కిం తాపః?** **25-316**

వేసవియైతే యెండలు గాయకుండునా?
**కిం గ్రీష్మే త్వాతపో న స్యాత్?** **25-316**

వొల్లని సతుల మాట వొప్పులునుఁదప్పులవు
**అనిష్టస్త్రీవచస్స్వేవ గుణో దోషో విభావ్యతే** **24-115**

వోజతో వజ్రాయుధాన కోపునా పర్వతాలు?
**వజ్రం సహంతే కిము శైలరాజాః?** **2-72**

వోలి మగఁడు గలాలికి నొప్పమి లేదు
**సత్యాస్తు భర్తృమత్యాశ్చ నైవ హానిర్భవేదిహ** **2-254**

శరణు చొచ్చినవాఁడు సర్వాపరాధియైనాను
పరగఁదప్పులు మఱి పట్టఁదగదు
**సర్వాపరాధీ శరణాగతశ్చేత్ తద్దోషజాతం గణయేన్న చైవ** **15-370**

శిరసుండ మోకాలికి నేసలు వెట్టఁగనేల?
**శీర్షే సత్యక్షతాః కిన్ను క్షిప్యంతే జానుని త్వయి** 13-52

శ్రీకాంతు నామము జిహ్వఁదగిలితే చాలు
యేకులజుఁడైనాను హీనమేమి?
**యేషాం తు జిహ్వా హరినామతత్పరా**
**జాతేశ్చ తేషాం గణనా నిరర్థా** 1-373

శ్రీపతిదాసులు చెడరెన్నడును
**దాసానాం శ్రీపతేః కాఽపి హానిర్నైవ కదాచన** 2-88

శ్రీపతినే పూజించిన కరములు
చోఁపి యాచకునకుఁజారవు కరములు
**శ్రీపతిపూజనతత్పరహస్తౌ యాచేతే నహ్యన్యం భువనే** 1-144

శ్రీ మహాలక్ష్మి యుండఁబొంచి దరిద్రమేల యుండు?
**మహాలక్ష్మీసన్నిధానే దారిద్ర్యం సముపేతి వా?** 15-109

సంగము మానక శాంతియు గలుగదు
**త్యాగాభావే తు సంగస్య న శాంతిర్భువి దేహినామ్** 1-483

సకలభూతదయ చాలఁగఁగలుగుట
ప్రకటించి దేహసంభవమైన ఫలము
**సర్వభూతదయా పుంసాం దేహప్రాప్తిఫలం ఖలు** 1-223

సతమై కొక్కెరలు హంసలఁబోలీనా?
**భవంతి కిం బకా హంసాః?** 23-88



సతికి జవ్వనమె జన్మమందిన ఫలము
**రమణ్యా యౌవనం నూనం భావ్యతే జన్మనః ఫలమ్** 24-439

సతతముఁబాయక జంటై వుండేది భాగ్యము
**సర్వదాఽవిరహో ద్వంద్వ స్థితిర్భాగ్యం తు దేహినామ్** 24-274

సతుల సుతులఁజూచి జగములోవారెల్ల
మతిలోన భ్రమయక మానరు
**సర్వే భ్రమావృతా లోకే దృష్ట్వైవ తు సతీః సుతాన్** 10-44

సతుల సొమ్ముల కాస పడఁజూతురా?
**ఆశా న కార్యా స్త్రీణాం తు ధనే పుంభిః కదాచన** 20-186

సమ్మతించిన మాటకు జగడములున్నవా?
**అంగీకృతే తు వచసి కిం వివాదా భవంతి వా?** 8-204

సరవిఁగోపించకుంటే జన్మమెల్లా సుఖమే
**కోపాభావే నరస్యేహ జన్మ సర్వం సుఖంకరమ్** 2-414

సరి నిన్న భుజిఇంచి చాలునన్న యన్నమే
అంది నేఁడప్పటిని నాస రేఁచీని
**హ్యో భుక్తమన్నం పర్యాప్తమాశాం జనయతేఽద్య చ** 3-352

సరిలేని మమకారజలధి దాటినఁగాని
అరుదైన నిజసౌఖ్య మది వొందరాదు
**మమకారోదధిం తీర్త్వా స్థిరం సౌఖ్యం సమాప్నుతే** 1-26

సాగరపుటమృతపు చవిలోఁజేదున్నదా?
**అమృతే సాగరోద్భూతే కటుతా కుత్ర వర్తతే?** **3-401**

సాదుఁదన మెక్కడిది సవతులకు?
**క్వ సాధుతా సపత్నీనామ్?** **25-316**

సానఁబట్టిన మణులు చాయలె కావా?
**శాణోత్కీర్ణో మణిర్నూనం జ్వలత్యుజ్జ్వలకాంతిభిః** **9-65**

సారెకు నుతించితేను చట్టైనాఁగరగును
**ముహుః స్తుతం చేత్పాషాణమపి గచ్ఛేద్ద్రవాత్మతామ్** **14-42**

సారె సారె జీవులను చంపకుంటే మేలు
**ముహుర్ముహుశ్చ జీవానాం హింసాభావో వరం నను** **3-447**

సిగ్గెరుగునా వయసు?
**వయో జానాతి కిం హ్రియమ్?** **16-277**

సిగ్గే మూలధనము చెలులకును
**హ్రీస్తు మూలధనం స్త్రీణామ్** **8-228**

సిరి గలదాని చేఁతలెల్లాఁజక్కనే
**శ్రీమత్యాః క్రియాః సర్వా యుక్తా భావ్యంత ఏవ హి** **22-147**

సిరులు దనకుండినాఁజేయి జాచు పరులకు
**శ్రీమానపి నరో లోభాదన్యాన్ ప్రార్థయతే ధనమ్** **3-290**

సిరులెన్ని గలిగినను చింతలే పెరుగు
**సంపత్సు చింతా వర్ధంతే** **3-322**



సుఖమును దుఃఖమును జోడుకోడెలు
**సుఖదుఃఖే తు సహప్రవర్తినీ** **1-505**

సుడివంటిది సంపద చుట్లఁబెనుచునుండు
అడఁచి నిరాశ బ్రహ్మానందమువంటిది
**ఆవర్తసదృశీ సంపత్ బ్రహ్మానందో నిరాశతా** **15-195**

సూదులవంటి మాటలు సోరిదిఁజెవి సోకితే
వాదులు వెట్టుకొననివాఁడే దేవుఁడు
**సూచీసదృక్షాసు శ్రుతాసు వాక్షు**
**న యో వివాదం జనయేత్ స దేవః** **2-117**

సేసినవారికి మరి సేసినంతే పుణ్యము
**కృతానుసారి పుణ్యం స్యాత్** **25-316**

సోగియునా మఱియు ముచ్చుకుఁబండువెన్నెలలు
**కిం చంద్రికా తోషయతేఽథ చోరమ్?** **1-242**

సొమ్ము గలవాఁడు తన సొమ్ము చెడనిచ్చునా!
**ధనీ తు నేచ్ఛతి స్వస్య ధననాశం కదాఽపి వా** **3-437**

సోరిది నాస మానుటే సోమపానము
**ఆశాత్యాగః సోమపానమ్** **2-159**

సోరిది నాస మానుటే సోమపానము
సరి మోనాన నుండుటే సన్యాసము
**ఆశాత్యాగః సోమపానం సన్న్యాసో మౌనభావితా** **2-159**

సొరిదిని పరుల మేలు చూచి సైపఁగలేక
తిరుగుచుండేటి కష్టదేహమిది యేల
**హితం పరేషాం సహతే న యస్తు**
**ధిక్ తస్య దేహం విచరంతమత్ర** **1-302**

హరిమందిరమున కరిగెడు పదములు
అధములిండ్ల కేఁగఁగ నలవడునా?
**హరిమందిరగమనే సక్తాః**
**పాదా నాఽధమగృహాణి యాంతి** **2-313**